

## ఢిల్లీపై ప్రధాని
2వ పేజీలో...

# వరాల జల్లు

**రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాల ప్రారంభం**



## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

## ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా

# తీసుకోవాలి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : ప్రతి ఒక్కరూ చదువుల తల్లి, భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఆమె విద్యాభివృద్ధికి కెంతో కృషి చేశారని కొనియాడారు. ఆ రోజుల్లోనే మహిళా సాధికారిత కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. శుక్రవారం ఆమె జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆ మహనీయురాలికి నివాళులు అర్పించారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక అసమానతలు, లింగ వివక్ష వంటి అనేక సామాజిక రుగ్మతలపై సావిత్రీబాయి పూలే అనేక పోరాటాలు చేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారుసమాజ హితం కోసం ఆ మహనీయురాలు చేసిన సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. కాగా, మహిళలు, ఆడపిల్లల చదువు కోసం చేసిన విశేష సేవలకు గానూ ప్రతి ఏటా జనవరి 3న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా టీచర్స్ డే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



## ట్రంప్ రాక ముందే అనేక

# డిమాండ్లు

## ఓపిటిపై అప్పుడే మొదలైన ఆందోళనలు

వాషింగ్టన్,జనవరి3 : ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది.

2వ పేజీలో...



4వ పేజీలో...

## రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే

# లక్ష్యం

## మల్లు భట్టి విక్రమార్క

సంగారెడ్డి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ స్పీకర్ మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో 2030 నాటికి రెండు వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ సర్కార్ పనిచేస్తోందని తెలిపారు. కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో ఆస్ట్రేలియా-ఇండియా క్రిటికల్ మినరల్స్ హబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండ్రోజుల వర్క్‌షాప్ కార్యక్రమంలో భట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఖనిజ ఉత్పత్తుల కోసం ఐఐటీ హైదరాబాద్‌తో సింగరేణి ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పారు.



## మరింత ఆలస్యంగా

# మంత్రివర్గ విస్తరణ

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు. కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్టానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.

## అధికారమత్తు దిగడంతో ప్రజలు

# గుర్తుకొస్తున్నారు

- పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు
- బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు
- కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా



2వ పేజీలో...



## రైతు కూలీల
2వ పేజీలో...

# సాయంపై

# తర్జన భర్జనలు

# గత పదేళ్లలో

# భ్రష్టుపట్టిన పరిపాలన

- అధికారంలోకి రాగానే గాడిన పెట్టాం
- అప్పుల కారణంగా మరిన్ని పనులు చేపట్టలేకపోతున్నాం
- గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణలో సీఎం రేవంత్



4వ పేజీలో...



## కుంభమేళాలో
2వ పేజీలో...

## వాతావరణ

# సమాచారం

## ప్రతి 15 నిముషాలకు మార్పులపై అలర్ట్



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 03,: కేటీఆర్‌కు ఇన్ని అస్తులు పెరగడానికి కారణమైన అల్లావుద్దీన్ అద్భుత దీపాన్ని చూపెట్టాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. తాము ఎన్నికల కోసం ఆస్తులు అమ్ముతున్నామని. మీకు ఆస్తులు ఎలా పెరుగుతున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలకు సిగ్గు, శరం ఏం లేదని షబ్బీర్ అలీ విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్ అవినీతిపై ఓపెన్ చాలెంజ్ చేశారు. ఉద్యమంలో కూడా కేటీఆర్ ఆస్తులు ఎలా పెరిగాయని ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో షబ్బీర్ అలీ మీడియాతో మాట్లాడుతూ... కేటీఆర్ ఐఏఎస్ అఫీసర్లను బకరాలను చేశారని మండిపడ్డారు. 2008లో రూ.4.32 కోట్ల రాలేదా అని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. ధర్నాచౌక్ దగ్గర బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ధర్నాచేయడం చాలా వింతగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసిన ధర్నాచౌక్ దగ్గరకు.. ఇప్పుడు కవిత వెళ్లి ధర్నా చేయడం నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. బీసీల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ధ్వజమెత్తారు. కవిత, కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందుకు వెళ్లి ధర్నా చేయాలని అన్నారు. పదేళ్ల పాలనలో బీసీలకు ఏం చేయనందుకు ఫార్మ్‌హౌస్ దగ్గర ధర్నా చేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో మీ కార్యవర్గంలో ఎవరైనా బీసీలు ఉన్నారా అని ప్రశ్నించారు. ఒక బీసీ మహేష్ గౌడ్‌ని పార్టీ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ చేసిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ కులగణనను కూడా విమర్శించిదని మండిపడ్డారు. అలాంటి బీఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

మొదటిపేజీ తరువాయి...

హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు. బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయం టూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించా రు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోంద న్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలా డుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామ న్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నా రు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# కుంభమేళాలో వాతావరణ సమాచారం

మొదటిపేజీ తరువాయి...

ప్రయాగ్‌రాజ్,జనవరి3 : కుంభమేళా నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులు అక్కడి వాతావరణం గురించి తెలుసుకునేందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేక పేజీని పొందుపర్చామని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రతీ 15 నిమిషాలకు ఒకసారి వాతావరణంలో వచ్చే మార్పులను తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలను అందులో జారీ చేస్తామని వెల్లడించారు. దీని కోసం కుంభమేళా నిర్వహించే ప్రాంతాన్ని తాత్కాలిక జిల్లాగా ప్రకటించామన్నారు. మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈనేపథ్యం లో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయి మంచు దట్టంగా కురుస్తోంది. కుంభమేళా నిర్వహించనున్న ఉత్తరప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో అధికారులు భక్తుల కోసం మరిన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కుంభమేళాకు హాజరయ్యే భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటుచేయడం కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. భద్రత కోసం పారామిలటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది ఆ ప్రాంతంలో మోహరించారని తెలిపారు.

# నీది నాలుకా.. తాటి మట్టా

## కడియం వ్యాఖ్యలపై తాటికొండ ఆగ్రహం

జనగామ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : నీది నాలుక తాటి మట్టా.... అన్నం తింటున్నావా గడ్డి తింటున్నావా అంటూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాటలపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాలు కేసీఆర్ కుటుంబంతో కూడి పొగిడిన వ్యక్తివి నువ్వు కాదా అని దుయ్యబట్టారు. అవకాశవాది నుంచి అవినీతి మాట రావడం సిగ్గుచేటు అని అన్నారు. కుట్రలు, కుతంత్రాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సానుభూతి పొందడానికే తన ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని రాజయ్య అన్నారు. కవితను అరెస్టు చేసిన రోజు రోడ్డుపై బైఠాయించి కవితను విడుదల చేయాలని ధర్నా చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. నువ్వు చేసిన మోసానికి బీఆర్ఎస్ వాళ్లే కాదు.. కాంగ్రెస్ వాళ్లు కూడా తు తు అంటున్నారని తాటికొండ రాజయ్య ఆరోపించారు. ఇంకోసారి కేసీఆర్ కుటుంబం గురించి మాట్లాడితే జాగ్రత్త అని హెచ్చరించారు. నియోజకవర్గంలో 1100 మంది దళితులకు దళిత బంధు రాకుండా అడ్డుకున్న వ్యక్తివి నువ్వేనని తాటికొండ రాజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ద్రోహివి నువ్వు, దళితుల పాలిట రాబందు నువ్వు అని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. టీడీపీలో, బీఆర్ఎస్ లో మంత్రి పదవులు అనుభవించి అక్రమ ఆస్తులు సంపాదించుకున్నావని అన్నారు. 1994లో నీ ఆస్తులు ఎన్ని.. ఇప్పుడు నీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. అవినీతితో సంపాదించుకున్న వాడు ఎవడైనా సాక్షాలు పెట్టుకుంటాడా.. నీ ఇల్లు, నీ పెట్రోల్ బంక్, నూరు భూములు, విదేశాలలో ఉన్న నీ ఆస్తులన్నీ సాక్ష్యం కాదా అని తాటికొండ రాజయ్య ఆరోపించారు.

# నటుడు అల్లు అర్జున్‌కు ఊరట



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 03: సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా.. నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది. 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 03, భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపా యల ఆర్థిక సాయం అందిస్తామ ని.. ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. రేవంత్ ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడు గుపెట్టింది. దీంతో సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నారుఅదే సమయంలో భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీల్లో అర్హులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇంటింటి సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం కోటి 16లక్షల కుటుంబాలు ఉన్నాయి. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు కార్డులు చలామణిలో ఉన్నాయి. ఈ కార్డుదారుల్లో భూమి లేని వారు దాదాపు 21 లక్షల నుంచి 23 లక్షల వరకు ఉండొచ్చని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. కానీ వీరిని మాత్రమే 12వేల సంస్థల ఎన్నికలపై పడుతుందని అంచనా వేస్తున్నారట.ఒకవేళ ఏ షరతు లేకుండా ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 2వందల కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున చెల్లించినా 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.అలా కాదని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న 23 లక్షల మందికి 12వేల చొప్పున చెల్లిస్తే 2వేల 7వందల కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. అంటే మొదటి విడతలో 6వేలు చెల్లిస్తే 1350 కోట్లు అవసరం. కాబట్టి ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారికి మాత్రమే 12వేల సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంటలు పండించే రైతులతో పాటు, పది ఎకరాలలోపు భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలనే యోచనలో ఉంది రేవంత్ సర్కార్.అయితే రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కోత పెడితే పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతోంది ప్రభుత్వం. ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ఇది కోతల ప్రభుత్వమని ఇప్పటికే అపోజిషన్ అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కసరత్తు చేయడంలో బిజీగా ఉందట తెలంగాణ ప్రభుత్వం. చూడాలి మరి ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన తర్వాత పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో.

# చైనాలో విజృంభిస్తున్న కొత్త వైరస్

మొదటిపేజీ తరువాయి...






ఈ వైరస్ వ్యాప్తిపై దృష్టి కేంద్రీకరించాలంటూ నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం ఆదేశించింది. శ్వాస కోశ లక్షణాలు, ఇతర ఫ్లూ కేసులను నిశితంగా పరిశీలించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. మరోవైపు ఈ వైరస్ శరవేగంగా వ్యాపిస్తోన్న నేపథ్యంలో అంతర్జాతీయ ఏజెన్సీలతో భారత ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ఫ్లూ, ఇతర శ్వాస కోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగా ఉంటాయని వైద్యులు వెల్లడిస్తున్నారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా ఉండడంతోపాటు శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా ఉంటుందని వివరిస్తున్నారు. అయితే వైరస్ తీవ్రత అధికంగా ఉంటే.. బ్రాంకైటిస్, నిమోనియాకు దారి తీయవచ్చని చెబుతున్నారు. ఇక ఈ వైరస్ సోకితే.. వ్యాధి లక్షణాలు బయటపడడానికి మూడు నుంచి ఆరో రోజుల వ్యవధి పడుతుందని అంటున్నారు. కానీ ఈ వైరస్.. చిన్నారులు, వృద్ధులు, రోగ నిరోధక శక్తి లేని వారికి సోకే అవకాశమున్నట్లు పలు వైద్య సంస్థలు ఇప్పటికే స్పష్టం చేశాయి.వైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితే ఈ వైరస్ వ్యాప్తి చెందుతోంది.

# ఢిల్లీపై ప్రధాని వరాల జల్లు

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ,జనవరి3 : ఢిల్లీ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ నేడు రూ.4,500 కోట్ల విలువైన వివిధ పథకాలను కానుకగా అందించనున్నారు. ప్రధాని మోదీ శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, శంకుస్థాపన చేసారు. 'అందరికీ హౌసింగ్' ప్రతిజ్ఞలో భాగంగా, ఢిల్లీలోని అశోక్ విహార్‌లోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో ఇన్-సిటు స్లమ్ రిహాబిలిటేషన్ ప్రాజెక్ట్ కింద మురికివాడల కోసం నిర్మించిన కొత్త ఎలాట్‌లను ప్రధాని మోదీ శుక్రవారం సందర్శించారు. ఢిల్లీలో ర్యాలీకి ముందు ప్రధాని మోడీ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక వీడియోను పోస్ట్ చేశారు. ఢిల్లీ ప్రజలకు మెరుగైన అవకాశాలు, నాణ్యమైన జీవితాన్ని అందించాలనే మా అచంచలమైన నిబద్ధత ఈ రోజు ప్రారంభించబడుతున్న ప్రాజెక్టులలో ప్రతిబింబిస్తుందని రాసుకొచ్చారు. ఢిల్లీలోని అశోక్ విహార్‌లో మురికివాడల కోసం కొత్తగా నిర్మించిన 1,675 ఫ్లాట్‌లను ప్రధాని మోడీ ప్రారంభించి, అర్హులైన లబ్ధిదారులకు స్వాభిమాన్ అపార్ట్‌మెంట్ల తాళాలను అందజేసారు. కొత్తగా నిర్మించిన ఎ÷-లాట్‌ల ప్రారంభోత్సవం ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా రెండవ విజయవంతమైన ఇన్-సిటు స్లమ్ పునరావాస ప్రాజెక్ట్‌ను పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ ముఖ్య లక్ష్యం ఢిల్లీలోని మురికివాడల నివాసులకు తగిన సౌకర్యాలతో మెరుగైన, ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించడం. ఇక ఎ÷-లాట్స్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు వెచ్చించగా.. అర్హులైన లబ్ధిదారులు మొత్తం సొమ్ములో 7 శాతం లోపే చెల్లించనున్నారు. అలాగే ఢిల్లీ యూనివర్శిటీలో రూ.600 కోట్ల కంటే ఎక్కువ వ్యయంతో మూడు కొత్త ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఇది తూర్పు ఢిల్లీలోని సూరజ్మల్ విహార్ లోని తూర్పు క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్, ద్వారకలోని పశ్చిమ క్యాంపస్‌లో ఒక అకడమిక్ బ్లాక్‌ని కలిగి ఉంటుంది. అలాగే నజఫ్‌గఢ్‌లోని రోషన్‌పురాలోని వీర్ సావర్కర్ కళాశాల భవనం కూడా ఉంది. వీటిలో విద్య కోసం అత్యాధునిక సౌకర్యాలు కల్పించనున్నారు.

# ట్రంప్ రాక ముందే అనేక డిమాండ్లు

మొదటిపేజీ తరువాయి...

అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు.. ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజనాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్దం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పలేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంఠాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలుశుక్రవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనముగా జయంతి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆడపిల్లల చదువు కోసం, నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి, సమాజంలో రుగ్మతల రూపుమాపేందుకు కృషి చేసిన సంఘసంస్కర్త, దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి,అని విద్యార్థి విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మహిళ ఉపాధ్యాయురాలను పాఠశాల కరస్పాండెంట్ ఘనంగా సన్మానించారు అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ రాజమణి మాట్లాడుతూ మహిళలు అందరూ అన్ని రంగాల్లో ముందుకు రావాలని తెలియజేశారు మాకు ఈ టీచర్ మృతి ఎంతగానో తృప్తినిస్తుందని దీనికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు ఆమె చేసినటువంటి సేవలను కొనియాడారు ఇందులో భాగంగా పాఠశాల ఉపాధ్యాయురాలు భూలక్ష్మి గౌతమి జేబా ఫౌజీయ చామంతి రజిత పాల్గొన్నారు.

## ఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజా నిషేధం



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో చైనా మాంజ పై నిషేధం. ఎవరైనా చైనా మాంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీ లు నిర్వహించడం జరుగుతుందని, సంక్రాంతి పండుగ తర్వాత చైనా మంజా వ్యర్థాల వల్ల పక్షులతోపాటు మనుషులకు హాని కలుగుతోందని గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్ తెలిపారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసినా ఐదేళ్లు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని హెచ్చరించారు.

## ఎంఆర్సి లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** తొలి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మంథని మండల విద్యా వనరుల కేంద్రంలో ఘనంగా ఉత్సవాలు నిర్వహించారు. మండల విద్యాధికారిణి దాసరి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ జయంతి ఉత్సవాల సమావేశంలో పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి పూలే కు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి లక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే యావత్ తెలుగు సమాజానికే కాకుండా భారత దేశంలోని మహిళలకు విద్య అవసరం యొక్క ఆవశ్యకతను వివరించిన ప్రచారం చేసిన మహామనిషి అని, ఆమె కృషి వల్లనే అట్టడుగు వర్గాల మహిళల కు విద్య ఫలాలు అందాయని అన్నారు. అట్టి మహోన్నతమైన వ్యక్తిత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేటి ఉపాధ్యాయులు, ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలల్లోని బడుగు బలహీన వర్గాల తోపాటు అన్ని సామాజిక వర్గాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి కృషి చేయాలని, అట్టి కృషిలో తమ వంతు పాత్రను నిర్వహించి ఈ సమాజం ముందుకు వెళ్లేలాగా తోడ్పాటు అందించాలని కోరారు. ఇట్టి వారి గొప్ప కృషికి అధికార యంత్రాంగం తరపున తాము కూడా అవసరమైన సహాయ సహకారాలు అందించి సమాజాభ్యున్నతిలో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో టి ఎస్ టి యు జిల్లా అధ్యక్షుడు బహుత్ కిషోర్, పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు ఎర్రం రమేష్, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువు కునే విద్యార్థుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కార్యక్రమాన్ని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి , జ్యోతి ప్రజ్వలన ప్రారంభించారని అన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో మనం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించా రు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్ష...**



**ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** మున్నేరు వరద నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. మున్నేరు నది కిరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్., డిజైన్, గత రికార్డుల ప్రకారం అత్యధిక నీటి ప్రవాహం స్థాయి ఎంత, రిటైనింగ్ వాల్ ఎంత ప్రవాహానికి ఎంత ఎత్తులో నిర్మించాలి వంటి అంశాలను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. బఫర్ జోన్ వద్ద ఎంత భూమి ఆక్రమణకు గురైంది, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎంత భూ సేకరణ చేయాలి, వచ్చే వానాకాలం నాటికి పూర్తి చేసే అవకాశాలు ఉన్నాయా, రాబోయే వరదల నియంత్రణకు ఏ చర్యలు తీసుకోవాలి వంటి వివరాలను తెలుసుకున్న కలెక్టర్ మ్యాప్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అత్యధికంగా వరద ప్రవాహం ఉన్న సమయంలో మున్నేరు నది వద్ద 3 లక్షల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చినా తట్టుకునేలా బఫర్ జోన్ నిర్దేశిస్తూ రిటైనింగ్ వాల్ డిజైన్ చేయడం జరిగిందని, రికార్డుల ప్రకారం మున్నేరు నది 36 మీటర్ల ఎత్తులో నీరు ప్రవహించిందని, దానిని పరిగణలోకి తీసుకుంటూ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు చేసినట్లు కలెక్టర్ కు సంబంధిత అధికారులు తెలిపారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ఆమోదం పొందిన డిజైన్ ప్రకారం అవసరమైన భూసేకరణ జరగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్ లు రవికుమార్, రాంప్రసాద్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** తొలి మహిళ ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని నియోజకవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తొలి ఉపాధ్యాయురాలుగా అనేక మహిళ పాఠశాలలు ఏర్పాటుచేసి విద్యనుఅందించడంజరిగిందన్నారు. సమాజంలోని కులతత్వం పై అలుపెరగని పోరాటం చేసి, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి పోరాటం చేసి, పీడిత ప్రజలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంథని రాకేష్, శ్రీపతి బాణయ్య, వేల్పుల రాజు, కుర్ర లింగయ్య, వీకే రవి, దొరగొర్ల శ్రీనివాస్, పర్వవేన మోహన్, లైసెట్టి రాజు, ఆర్ల నారాయణ, ఎరుకల రమేష్, గొల్లపెల్లి శ్రీనివాస్, ఎరుకల సురేష్, మంథని శ్రీనివాస్, జనగామ సడవలి, పోరండ్ల రంజిత్, బూడిద రంజిత్, బూడిద రమేష్, రొడ్డ రాజేశ్వర రావు,నరెడ్ల కిరణ్, పులి రామకృష్ణ,రేపాక శ్రీనివాస్,ఆర్ల జ్ఞాని, మంథని ప్రదీప్, కొయ్యల వినయ్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహార పంపిణీ



**మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** మంథని బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాతల సహాయంతో అల్పాహారాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత పంపిణీ చేశారు. ఇదే పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు చౌడారపు శ్రీనివాస్ వారి తల్లి గారి జ్ఞాపకార్థం నెల రోజుల పాటు 50 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి పది రూపాయల విలువచేసే అల్పాహారాన్ని అందించారు. అదేవిధంగా మల్హార్ మండల్ లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గజాడి మహేష్ 50 మంది విద్యార్థులకు ఐదు రోజులకు సరిపడా అల్పాహారాన్ని అందించారు. వాటిని శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు సాయంత్రం ఐదున్నర వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున అల్పాహారం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని దాతల దృష్టికి తీసుకురాగా వారు అల్పాహారాన్ని అందించడం జరిగింది. అల్పాహారం అందించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,మహేష్ కు పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# హమాలీలతో రైతులకు నష్టం

## హమాలీలు అధిక ధరలు డిమాండ్ చేస్తున్నారు

**రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 03, :** రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్మడానికి వచ్చిన రైతులను కూరమగాయల మార్కెట్లోని హమాలీలు సకాలంలో వాహనాల నుంచి దించకపోవడంతో సమయం వృధా అవడమే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని రాత్రి రెండు గంటలకు రైతులు కూరగాయల మార్కెట్ కు వస్తు న్నారని అంతేకాకుండా హమాలీలు మాకు రోజు కూరగాయలు ఇవ్వాలని రైతులను వేధింపులకు గురి చేస్తున్నారని అంతేకాకుండా ఇక్కడ లేని విధంగా హమాలీలు రైతుల దగ్గర అధిక ధరలు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు.





హైదరాబాద్, జనవరి3 : గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేశామని ఉద్ఘాటించారు.. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కష్టకాలంలో బాధ్యతలు చేపట్టిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంలో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసునని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఒక గొప్ప అవకాశం తమ ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంపై ఆధారపడి ప్రజల కోసం పనిచేసే వారికి ప్రతీ నెలా మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. అక్కడక్కడా కొన్ని సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోవడంతో కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'ప్రతీ నెల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.18500 కోట్లు. ఇది ప్రభుత్వ అవసరాలకు సరిపోవడం లేదు. అన్నీ సక్రమంగా నిర్వహించాలంటే రూ.30వేల కోట్లు కావాలి. వచ్చే ఆదాయంలో రూ.6500కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అవసరాలకు చెల్లిస్తున్నాం. మరో రూ. 6500 కోట్లు ప్రతీ నెల అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి. మిగిలిన రూ. 5500 కోట్లలో సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన పరిస్థితి. కనీస అవసరాలకు ప్రతీ నెల రూ. 22500 కోట్లు కావాలి. వచ్చిన ఆదాయంతో పోలిస్తే రూ.4000 కోట్లు తక్కువ పడుతోంది. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేర్చేది ఉద్యోగులే. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో సామాజిక మార్పును తీసుకొచ్చాం. ఆర్థికపరమైన మార్పులు తీసుకురావాలంటే ఇంకా కొంత సమయం పడుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పారదర్శకంగా ఖర్చు చేసేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇచ్చినా తీసుకుంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రభుత్వ



ఆదాయం ప్రతీ నెలా మరో రూ.4000 కోట్లు పెంచుకోవాలి. సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం మనది?ఆదాయాన్ని పెంచాలన్నా, పెంచిన ఆదాయం పంచాలన్నా మీ చేతుల్లోనే ఉంది. మీ సమస్యలు చెప్పండి? పరిష్కారానికి కార్యాచరణ చేపడతాం. ఈ ప్రభుత్వం మీ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరిస్తుంది. సమస్యల పరిష్కారానికి మీరు ధర్నాలే చేయాల్సిన అవసరం లేదు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి. రాజకీయాల కోసం కొందరు నిరసనలు, ధర్నాలకు ప్రేరేపిస్తున్నారు. వారి ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది మీరే. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మాకు ఉన్నా చేయలేని పరిస్థితి. సర్వశిక్షా అభియాన్ కేంద్ర ప్రభుత్వ స్కీమ్. ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే న్యాయస్థానాల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అవకాశం లేకపోయినా రెగ్యులరైజ్ చేయాలని పట్టుబడితే సమస్య పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదు. ప్రభుత్వ ఆదాయం పెంచుకునేం దుకు మీ సహకారం కావాలి. మీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. మిమ్మల్ని కష్టపెట్టి మీకు నష్టం కలిగే పనులు మా ప్రభుత్వం చేయదు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు , టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,సహ అధ్యక్ష్యుడు శ్యామ్ , రాష్ట్ర నేతలు ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ రావు, లక్ష్మణ్ గౌడ్, కృష్ణాయాదవ్, సహదేవ్, రామకృష్ణ గౌడ్, దీపారెడ్డి,సుజాత, పరమేశ్వర్ రెడ్డి, అస్నాల శ్రీనివాస్ 33 జిల్లాల టీజీఓ అధ్యక్ష్య, కార్యదర్శులు పాల్గొన్నారు.





## మొదటిపేజీ తరువాయి...

దేశ ప్రగతిలో ఐఐటీలది కీలక పాత్రని, మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఈ ఆధునిక దేవాలయాలైన ఐఐటీలకి అంకురార్పణ చేశారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. ఐఐటీ హైదరాబాద్ విద్యాసం స్థ కాదని, ఆవిష్కరణలకు కేంద్ర బిందువని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఫ్లోటింగ్ సోలార్‌పై పెట్టుబడులు పెడుతామని, గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా తెలంగాణను మారుస్తామని ఆయన చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సంగారెడ్డికి ఐఐటీ వచ్చిందని భట్టి గుర్తు చేశారు. వైఎస్ రాజకీయ నేతే కాదు.. విజన్ ఉన్న గొప్ప నాయకుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు.

# మన సంస్కృతిని కాపాడుదాం

### -ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

మిర్యాలగూడ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా పండగలు ఉన్నాయని వాటిని కాపాడాలని కోరారు ముఖ్యంగా మహిళలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని దీనికి మహిళలందరూ మద్దతు తెలిపాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలు అక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. అనంతరం ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు పోటీలో పాల్గొన్న వారందరికీ కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలోఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబొయిన వరలక్ష్మి, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరుశురాములు,యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి ఐద్వా నాయకురాలు గాదె పద్మ, అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధనా, ఊర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ, నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

**-నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి**

**-అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం**

**-రీజినల్ రింగ్ ర ఓడ్డుపై సమీక్షలో సీఎం రేవంత్**





హైదరాబాద్,జనవరి3: రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్‌ఆర్‌ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్‌అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ పక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

# తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి ఫూలే

### -జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : మహిళల అభ్యున్నతికి పాటు పడిన గొప్ప సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి ఫూలే ను ఆదర్శంగా తీసుకొని మహిళల విద్య కోసం ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి భాయి ఫూలే జన్మదినం సందర్భంగా జిల్లా గ్రంథాలయం నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిధిగా విచ్చేసి సావిత్రి బాయి ఫులె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు చదువుకోవడానికి అనుకూలమైన పరిస్థితులు లేని సమయంలో సావిత్రి భాయి ఫూలే తన భర్త మహాత్మ జ్యోతిరావు ఫూలెతో కలిసి మహిళల విద్య కోసం పాఠశాలను స్థాపించారని అన్నారు. ఎన్నో ఆటంకాలు ఎదురైనప్పటికి మొక్కవోని ధైర్యంతో, పట్టుదలతో మహిళల అభ్యున్నతికి సావిత్రి భాయి ఫూలే కృషి చేశారని అన్నారు. జిల్లా గ్రంథాలయం నందు మహిళలు చదువుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ శ్యామ్ సుందర్ రెడ్డి, లైబ్రేరియన్ స్రజన, గ్రంథాలయ సిబ్బంది శ్రీను, లక్ష్మమ్మ, శివాని, పాఠకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించునందుకు అభినందనలు తెలిపారు.రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని, కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావు, సిబ్బంది, అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ తొలి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించాలని కోరారు. భారతదేశపు తొలి మహిళ ఉపాధ్యాయురాలుగ చేసిన సేవలు కొనియాడరు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్స్, షటర్స్, చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్ పహాడ్ మహిళ ఉపాధ్యాయురాలు తాడిశెట్టి నాగమణి, గుడిపాటి పుష్పలత మహిళా ఉపాధ్యాయురాలని ఘనంగా సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇంచార్జ్ గో సేవా మిట్టపల్లి రమేష్ , సెక్రటరీ పాలవరపు భవాని, ట్రెజరర్ లకుమారపు పద్మజ, ఉప్పల మంజుల, ఉప్పల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన బీసీ లెక్చరర్ల సంఘం

నిజామాబాద్ రూరల్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : అనగారిన వర్గాల ఆశాజ్యోతి శ్రీ జ్యోతిరావుపూలే సతీమణి సావిత్రీ బాయి పూలే జన్మదినం ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడిదల చేయటం హర్షణీయం అని "తెలంగాణ బీ సి లెక్చరర్ల సంఘం" రాష్ట్ర ప్రదాన కార్యదర్శి మామిడి విట్టల్ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసారు. మహిళా అభ్యుదయానికి కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి భాయి పూలే ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు ధర్పల్లి కలశాలలో విద్యార్ధులకు బహుమతులు బహుకరించారు ఈకార్యక్రమానికీ అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ శ్రీనాథ్ ,సురేష్ బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.



నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : ధరణి పోర్టల్ లో అన్ని మాడ్యూల్స్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కట్టంగూరు తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ ను పరిశీలించారు. పోర్టల్ లో వివిధ మాడ్యూల్స్ కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను, ఫైళ్లను ఆమె పరిశీలించి తహసిల్దార్ ప్రసాద్ కు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.భూములకు సంబంధించి ఇప్పటివరకు సంతకం చేయని ఖాతాలను గ్రామం వారిగా పరిశీలించాలని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాల పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే మీ- సేవ దరఖాస్తులను సైతం ఆమె సమీక్షించి వేగవంతం చేయాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్థానికంగా ప్రసవాలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, మాత శిశు మరణాలు సంభవించకుండా చర్యలు చేపట్టాలని , గత నవంబర్, డిసెంబర్ నెలల్లో కట్టంగూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శిశు మరణాలు సంభవించడం పట్ల ఆమె స్పందిస్తూ తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ఆశ వర్కర్లతో సమావేశం నిర్వహించి ప్రసవం సందర్భంగా ఇబ్బందులు పడకుండా, అలాగే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిచ్చేందుకు ,మాతా, శిశు మరణాలు తగ్గించేందుకు ఐరన్ మాత్రలు, పౌష్టికాహారం తీసుకోవడంపై గర్భిణీ స్త్రీలతో పాటు, తల్లిదండ్రులు, అత్తమామలకు అవగాహన కల్పించాలన్నారు. నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎంపిడిఓ జ్ఞాన ప్రకాష్ తో మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఇటీవల కాలంలో గ్రామాలలో వీధి కుక్కల బారిన పడేవారి సంఖ్య పెరుగుతున్నదని, వీటిని తగ్గించేందుకు పారిశుధ్యం ఒకటే మార్గం అని ,ముఖ్యంగా ఆహార పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కుక్కలు ఎక్కువగా పెరిగేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఇలా చేయకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై త్వరలోనే ఎంపీడీవోలు, వైద్యాధికారులతో జిల్లా స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు.కట్టంగూర్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ , ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ తదితరులు ఉన్నారు.



# 2025 ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలకు సుఖసంతోషాలు వెల్లి విరియాలి అభివృద్ధి సంక్షేమలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్, అడిషనల్ ఎస్పీ మహేందర్, డిఆర్ఓ భుజంగరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, సంబంధిత కలెక్టరేట్ సూపర్డెంట్ సంబంధిత జిల్లా అధికారులు, టిజి ఓస్, టీఎన్జీవోస్ నాయకులు కలెక్టరేట్ రెవిన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కలెక్టర్ ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని అభివృద్ధిని వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమవుతూ సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని పేర్కొన్నారు. సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పూల బొకేలకు బదులు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలనే కాంక్ష అభినందనీయమన్నారు. నోట్ పుస్తకాలు పెన్నులు అందించిన అధికారులు అభినందించారు. త్వరలోనే వాటిని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వివిధ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ నర్సిరెడ్డి






నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఎల్బీసీ వద్ద ఉన్న డాన్ బోస్కో పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ఎమ్మెల్సీ నర్సిరెడ్డి తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అంతేకాక సావిత్రిబాయి పూలే జయంతి మరియు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ అన్నది ప్రతిచోట, ప్రతిరోజు ఉంటుందని తెలిపారు. జీవనశైలిని సైతం మార్చే శక్తి సైన్స్ కు ఉందని, రిలేటివిటీ థియరీ కి సైన్స్ పునాది వేసిందని, ప్రపంచంలో ప్రతి అంశానికి సైన్సు, గణితాలు పునాది వంటివి అని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు సైన్సు, గణితానికి సంబంధించి కనీసం ఒక్క పేజీ అయిన చదవడం అలవాటు చేసుకోవాలని, దీనివల్ల జీవనశైలిని మార్చుకోవచ్చని అన్నారు. కొన్ని రోజుల తర్వాత ఇదే జీవనశైలిగా మారుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సైన్స్ అభివృద్ధి కి మంచి వాతావరణం ఉందని ,విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ సైన్స్ ద్వారా శాంతి సమాజాన్ని సృష్టిద్దామని పిలుపునిచ్చారు. అందరూ సైన్స్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, సైన్స్ టెంపర్ పెరగాల్సిన అవసరం ఉందని, సైన్స్ లో వస్తున్న చాలెంజీలను ఎదుర్కొనే విధంగా తయారు కావాలని తెలిపారు. సైన్స్ తోనే అన్ని అభివృద్ధి చెందుతున్నాయని, ముఖ్యంగా ఎంతో వెనుకబడిన నల్గొండ ప్రాంతం సైన్స్ వల్లనే అభివృద్ధి అయిందని, ఇప్పుడు నల్గొండలో ఏటుచూసిన అభివృద్ధి స్పష్టంగా కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మదిలో సైన్స్ బోధన చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా బోధించాలని తెలిపారు. సివి రామన్ చెప్పిన కొటేషన్ ను ఆయన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తెలియజేస్తూ "నా మతం సైన్స్. నేను సైన్స్ ని నమ్ముతానని" సి వి రామన్ తెలియజేశారన్నారు. జనవరి 3 ను ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతితో పాటు ,మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించునందున ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పని చేయాలని కోరారు. మున్సిపల్ లో చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలను బయటికి తీసేందుకు జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు ఉపయోగపడతాయని ,వినడం కన్నా ప్రాక్టికల్ గా చూడడం ద్వారా ఎక్కువగా నేర్చుకోవచ్చని, విద్యార్థులు చిన్నప్పటినుండి సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు.జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి స్వాగతోపన్యాసం చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డాన్ బోస్కో స్కూల్ ప్రిన్సిపల్ బాలశౌరి ,ఉప రవాణా కమిషనర్ వాణి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు రోడ్డు భద్రతపై రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి విధ్యా వైజ్ఞానిక ప్రదర్శనను ముఖ్య అతిథులు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులు సైన్స్ ,గణితం, పర్యావరణం పై ఏర్పాటు చేసిన ప్రదర్శనలను తిలకించారు. కార్యక్రమం ప్రారంభంలో బాల భవన్ ఆధ్వర్యంలో విద్యార్థులు ఇచ్చిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తాం

## -ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని, అదిశగా రేవంత్ సర్కార్ ముందుకుసాగుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్యను అందిస్తామని మోసం చేసిందన్నారు. తమ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి విద్యా సంస్థలను నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒకటి స్థాపిస్తున్నామని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేందుకు మెస్ చార్జీలు పెంచిందన్నారు. మరోవైపు హాస్టల్ విద్యార్థులకు సైతం కాస్మోటిక్ చార్జీలు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. పేద విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు టీచర్లు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, టీపీటిఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగోటి యాదగిరి, వెంకట్రామిరెడ్డి,జిల్లా నాయకులు సంగయ్య, హిరలాల్, శ్రీనివాస్ రెడ్డీ, ప్రభాకర్, రమేష్, సాయిబాబా, యాదగిరి, రాజయ్య, భాగ్యలక్ష్మి, సంగీత, స్వప్నశ్రీ, నసిరోద్దీన్, నాగరాజు, పీర్ సింగ్, కొమ్మ శ్రీనివాస్, వాసు, సుదీర్ రెడ్డీ, శివరాం లు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలి



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా చివరి వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్ ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులతో కలిసి శాసనసభ్యులు సమీక్షించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ రబీ-2024-25 యాసంగి పంటలకు గాను జిల్లాలో ఉన్న మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్ సింగూరు ద్వారా సాగునీరు అందించడంలో భాగంగా గన్ పూర్ ఆయకట్టు 21,625 హెక్టార్స్ సాగవుతుందని, విడతల వారీగా సాగునీరు అందించడంలో సింగూర్ వారికి అనుమతి కోసం లెటర్ ద్వారా పంపడం జరుగుతుందన్నారు. 16 జనవరి రోజునుండి మొదటి విడతగా సాగునీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు జనవరి నుండి ఏప్రిల్ మాసం వరకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు వెళ్లే విధంగా కృషి చేస్తున్నట్లు వివరించారు. మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద 10 చెరువులకు గాను 500 ఎకరాల ఆయ కట్టుకు సాగునీరు అందుతుందన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో2694 మైనర్ ఇరిగేషన్ చెరువులకు గాను 1,25,138 ఎకరాలు సాగవుతుందని, యాసంగి రైతులు ఏ పంటలు పండించాలి సన్నధాన్యం పండించే విధంగా ప్రాధాన్యత కల్పించాలని సాగునీరు అందించడంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇ ఇ ఆర్ శ్రీనివాసరావు, డిఇ శివ నాగరాజు, జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ కుమార్, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రైతు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలు



మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం విద్యా శాఖ ఆధ్వర్యంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు. ప్రధాన సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఇతర జిల్లా అధికారులు పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు. సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, సంబంధిత ఇతర జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలతో రైతులకు నష్టం

## హమాలీలు అధిక ధరలు డిమాండ్ చేస్తున్నారు

రామగుండం, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: రైతులు పండించిన పంటను మార్కెట్లో అమ్మడానికి వచ్చిన రైతులను కూరగాయల మార్కెట్లోని హమాలీలు సకాలంలో వాహనాల కూరగాయలను దించకపోవడం తో సమయం వృధా అవడమే కాకుండా ఆర్థికంగా నష్టపోతున్నారని శుక్రవారం నాడు కూరగాయల మార్కెట్లో రైతులు నిరసనకు దిగారు. రైతులు ప్రతిరోజు రాత్రి రెండు గంటలకు కూరగాయల మార్కెట్ కు వస్తున్నారని అంతేకాకుండా హమాలీలు మాకు రోజు కూరగాయలు ఇవ్వాలని రైతులను వేధింపులకు గురి చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఏక్కడ లేని విధంగా హమాలీలు రైతుల దగ్గర అధిక ధరలు తీసుకుంటున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని ): ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన శాస్త్రీయ వాది, మేధావి లూయిస్ బ్రెయిలీ... ఆయన ఫ్రాన్స్ దేశంలో పారిస్ నగరానికి 20 మైళ్ళ దూరంలోనున్న మారుమూలలో నున్నటువంటి రాన క్రూవె గ్రామంలో మౌనిక్ సైమన్ దంపతులకు జనవరి 4, 1809లో జన్మించారు. దారిద్ర్య రేఖకు మైళ్ళ దూరంలోనున్న నిరుపేద కుటుంబం, మౌనిక్ సైమన్ దంపతులకు ముగ్గురు సంతానంలో చివరి వాడే లూయిస్ బ్రెయిలీ. మౌనిక్ సైమన్ దంపతులు వృత్తిరీత్యా చర్మకారులు. లెదర్ ఉపయోగించి జీన్లు, రకాల సామాగ్రి తయారుచేసి చుట్టుపక్క ఊళ్లల్లో అమ్ముకుంటూ పోషణ సాగించేవారు. లూయిస్ బ్రెయిలీ చాలా చురుకైనవాడు. మూడు సంవత్సరాల వయసున్నప్పుడే వాళ్ళ అన్న పుస్తకాలు చదివేవాడు. తన తండ్రితో ఒక రోజు గుర్రపు జీన్లు తయారుచేసుకునే వాళ్ళ షాపుకు వెళ్ళాడు. అక్కడున్న పదునైన చువ్వ, కత్తులతో తండ్రిని అనుకరిస్తున్నాడు. తండ్రి కూడా పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఈసారి మాత్రం పదునైన కత్తి నాన్నను అనుకరిస్తూ ఉన్న క్రమంలోనే ఎగిరి వచ్చి ఒక కంటిలో గుచ్చుకుంది. స్థానిక హాస్పిటల్లో వైద్యునికి తల్లిదండ్రులు చూపించారు. బీదరికం కారణంగా మంచి వైద్యం అందిచ లేకపోవడంతో కంటిచూపు మొత్తం పోయింది. మొదట ప్రమాదానికి గురైన కన్ను కొంత కాలానికే ఇన్ఫెక్షన్ అయి రెండవ కంటిచూపు తన 5వ ఏట పూర్తిగా కోల్పోయి అంధత్వానికి దారితీసింది. అందరిలాగానే తన కొడుకు చదువుకోవాలనే ఆశయంతో మౌనిక్ సైమన్ దంపతులు లూయిస్ బ్రెయిలిని అక్క అన్నతో పాటుగా వారి గ్రామంలో నున్న పాఠశాలకు పంపించారు. ఆ పాఠశాలలో బ్రెయిలీ కనబరిచిన అద్భుత ప్రతిభను గమనించిన తన తండ్రి చెక్కపై మేకుల అక్షరాల రూపంలో బిగించి వాటిని తాకడం ద్వారా బ్రెయిలీకి అక్షర జ్ఞానం కలిగించాడు. చదువుకోవాలనే పట్టుదలను తన తెలివితేటల్ని చూసి ఉపాధ్యాయులే ఆశ్చర్యానికి గురైయ్యేవారు.

ప్రపంచంలో మొదటగా 1784లో వాలంటీస్ హవే చేత ప్రారంభం అయిన అంధుల పాఠశాలలో పుస్తకాలు అన్నీ కాగితంపై మేకులతో ఉబ్బెత్తుగా చేసి అంధులు తడిమడం ద్వారా గుర్తుపట్టేట్లు చేసి విద్యాబోధన చేసేవారు. ఈ పుస్తకాలు పెద్దగా బరువుగా ఖరీదైనవిగా ఉండడంవల్ల వీటి ద్వారా విద్యాభ్యాసం సాధ్యపడేది కాదు. దీనితో సంతృప్తి చెందనటువంటి లూయిస్ బ్రెయిలి 1821లో చార్లెస్ బార్ బెరియన్ అను సైన్యాధికారి రూపొందించినటువంటి పాఠశాలలో రహస్య డీకోడ్ భాష ద్వారా సైనికులకు 12 చుక్కలతో మాత్రమే శిక్షణను ఇచ్చేవాడు. బార్ బెరియన్ పాఠశాలలో చేరి 12 చుక్కల లిపితో కొంత కాలం చదువుకొనసాగింది. దానితో సంతృప్తి చెందకుండా దానిపై అనేక పరిశోధనలు చేయడం ప్రారంభించాడు. దాదాపు 11 సంవత్సరాల పరిశోధనల అనంతరం 1832లో అభివృద్ధి చెందిన సరళ పద్ధతిలో చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపికి బ్రెయిలి పేరు మీదగానే నామకరణం చేయడం మూలంగా బ్రెయిలీ లిపి అని పేరు వచ్చింది.

లూయిస్ బ్రెయిలీ మేధాశక్తికి బహుమతిగా నేషనల్ స్కూల్ ఫర్ ది బ్లైండ్ నందు ప్రొఫెసర్ పోస్టుకు 1833లో ఎంపికయ్యారు. లూయిస్ బ్రెయిలి విద్యార్థులకు హిస్టరి, ఆల్‌జిబ్రా, చరిత్ర పాఠ్యాంశాలు బోధించేవారు. 1831లో 6 చుక్కల లిపిని కనుగొన్నప్పటికి కూడా ప్రశాంతంగా ఉండకుండా నిరంతరం శ్రమిస్తూ 1839లో సున్నితమైన సులభతరమైన డెకాపాయింట్ అను కొత్త పద్ధతిని ఉపయోగించి పేపరుపై రంధ్రాలు సులభంగా చేసే పద్ధతిని కనిపెట్టి బ్రెయిలీ లిపిని అభివృద్ధి పరిచాడు. లూయిస్ మంచి సంగీత విధ్వాంసుడు. ఇతను 1834 - 1839 వరకు ఫ్రాన్స్ దేశంలోనున్న చర్చిల్లో సంగీత ప్రదర్శనలు ఇచ్చేవాడు. వాలంటీస్ హాలే చనిపోయిన తర్వాత అనంతరం వచ్చిన అంధుల పాఠశాల ప్రిన్సిపల్‌గా వచ్చినటువంటి డాక్టర్ అలెగ్జాండర్ ఫ్రాన్సిస్, లూయిసను చరిత్ర పుస్తకాన్ని మొత్తం బ్రెయిలి లిపిలోకి అనువాదం చేసినందుకు తన ఉద్యోగం నుంచి తీసేసాడు. లూయిస్ బ్రెయిలీ కనిపెట్టిన లిపి ప్రస్తుతమున్న కంప్యూటర్ భాషకు వీలుగా రూపొందించబడిందంటేనే లూయిస్ బ్రెయిలీ ముందు చూపు ఎంతో అర్థమవుతుంది. బ్రెయిలీ లిపి కనుగొనబడిన తర్వాత సమాచార రంగంలో అంధులకు విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన తర్వాత ఆయన గొప్పతనాన్ని గుర్తించిన ప్రపంచ దేశాలు తన పేరు మీద పోస్టల్ స్టాంపులు, కరెన్సీ విద్యా సంస్థలకు, పట్టణాలకు పేర్లను పెట్టుకుంటున్నాయి. మన దేశంలో రెండు రూపాయల కాయిన్‌ను, యుఎస్ఎ ఒక డాలరును, ఫ్రాన్స్, జర్మనీ ప్రపంచ వ్యాపితంగా చెల్లుబాటయ్యే పోస్టల్ స్టాంపును విడుదల చేసింది. మానసిక సామర్థ్యానికి వైకల్యం అడ్డుకాదని ఆత్మవిశ్వాసం ఉంటే ఏదైనా సాధించవచ్చునని అంధుడై అంధుల కోసం ప్రస్తుతం ఉన్న కంప్యూటర్ పరిజ్ఞానానికి అనుకూలంగా చిన్ననాటి నుంచి అనారోగ్యం సమస్యలతో బాధపడుతున్న లూయిసను ట్యుబరిక్యులోస్ అను మహమ్మారి వ్యాధి పట్టిపీడించడంతో 1852లో తన సొంత గ్రామం అయిన క్రూవెలో ప్రాణాలు విడిచాడు. లూయిస్ బ్రెయిలీ చనిపోయిన రెండు సంవత్సరాల అనంతరం లిపి ప్రాచుర్యంలోకి వచ్చింది. యూరోపలో 1873 అనంతరం లిపి విస్తరించింది

భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే గారి జయంతిని పురస్కరించుకొని చెన్నూరు పట్టణంలో గల పూలే చౌక్ వద్ద సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు చెన్నూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ అర్చనా రామ్ లాల్ గిల్డ , నవాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాయిని సతీష్ రాజ్, మాజీ సర్పంచ్ సాధన బోయిన కృష్ణ లు పూలదండలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఉ ద్యోగస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుల సంఘాల నాయకులు, యువకులు, మహాత్మ జ్యోతిరావు పూలే యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

**-చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు.**

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడ జనవరి 01 నుండి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ -%శ×% ను ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వివిధ డిపార్ట్మెంట్ లకు చెందిన అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్,అదనపు ఎస్పీ చంద్రయ్య,వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ -%శ×% లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని,క్షణికావేషంలో పిల్లలు తొందరపాటులో చిన్న చిన్న విషయాలకే తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉ ంటున్నారని,ఇట్టి అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు వారిని ప్రమాదకర పనుల్లో వారితో పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని,గత సంవత్సరం నిర్వహించిన ఆపరేషన్ స్మైల్,ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తప్పిపోయిన పిల్లలను వెతికి 'దర్పణ్ ' అప్లికేషన్ ద్వారా వారిని గుర్తించి,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచి తిరిగి తల్లి దండ్రుల వద్దకు చేర్చి వారి శోకాన్ని తీర్చాలన్నారు. బిక్షాటన చేస్తున్న వారి గురించి,బాలకార్మికుల గురించి ఎప్పటి కప్పుడు సమాచారం ఇవ్వడానికి చైల్డ్ హెల్ప్ లైన్ కు చెందిన 1098,112 నెంబర్ల గురించి ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. సిరిసిల్ల, వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక సబ్-ఇన్స్పెక్టర్ తో పాటుగా ఒక మహిళా పోలీస్ అధికారి, నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో నెల రోజుల పాటు ఇదే పనిపై ఇటుక బట్టి లు,వివిధ రకాల పరిశ్రమలు,బస్ స్టేషన్లు, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద క్షుణ్ణంగా పరిశీలించి కుటుంబాలకు దూరంగా ఉ ంటున్న పిల్లలను గుర్తించాలని అన్నారు. స్కూల్స్ కు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే డయల్ 100కు ఫోన్ చేసి లేదా పోలీస్ లకు సమాచారం తెలపాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,%జఔజ% చైర్మన్ అంజయ్య,%ణవీడనూ% రజిత, ఎస్.ఐ రమేష్,షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గీత కార్మికులకు సహకారాలు అందిస్తా



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: పాలకుర్తి మండలం రానాపూర్ కన్నాల ఎలుకలపల్లి గ్రామాల గీత కార్మికులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తారని మంథని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి పుట్ట మధు అన్నారు. శు క్రవారం పాలకుర్తి మండలం లోని రానాపూర్ శివారులోని ఈత వనంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో వంటవార్పును నిర్వహించారు. ముందుగా ఎన్ టి పి సి యాజమాన్యం తొలగించిన ఈతవనాన్ని ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమానికి హాజరైన పుట్ట మధు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న రానాపూర్ కన్నాల ఎలుకలపల్లి గ్రామాల గౌడ కులస్తులకు ఎన్టిపిసి వారు చెట్లను తొలగించడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది అని మధు అన్నారు. ఎన్టిపిసి సంస్థ వారు ఇప్పటికైనా మానవతా దృక్పథంతో వారి పొట్టలు కొట్టకుండా ఈత వనాన్ని తొలగించకూడదని అన్నారు. దీనికిగాను ప్రభుత్వం కూడా చొరవ తీసుకొని గీత కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో గీత కార్మికులకు పెద్దదిక్కుగా ఉన్న ఈత చెట్లను తొలగిస్తే వారికి జీవనోపాధి లేకుండా పోతుందని వారి కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి నెలకొందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు అధికారులు జోక్యం చేసుకొని ఈ గౌడ కులస్తులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లన్న. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి గౌడ్. మోగు దెబ్బ జిల్లా అధ్యక్షుడు బిందె నాగభూషణం రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఎరుకల రాజయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉంగ్రా శంకర్ మాదిగ పర్యావరణ వేత్త. ఉమామహేశ్వరరావు గౌడ సంఘం అధ్యక్షుడు వేగలోపు రాజయ్య గౌడ్. నాగుల నారాయణ గౌడ్ ఉపాధ్యక్షుడు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ బాలసాని స్వరూప కుమార్ గౌడ్. మల్కా రామస్వామి. సముద్రాల కనకయ్య గౌడ్. బాలకోని కుమార్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్. సముద్రాల కనకయ్య. నేరెళ్ల శ్రీనివాస్. కోల నరస గౌడ్ ఎలకలపల్లి మాజీ సర్పంచ్ రాజ్ కుమార్. సర్పంచ్ రాజు నాయక్ జీడి నగర్ ఎంపీటీసీ బండారి కిరణ్ కన్నాల మాజ ఎంపీటీసీ అతిక్ జీనగర్ మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమస్వరూపిణి సావిత్రిబాయి పూలే



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమిద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయుటం తమ సామాజిక బాధ్యతగా విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారు. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. ఈమే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజును మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించిందని ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే ను స్మరించుకోవడం అందరి భాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన చోదకులకు పుష్పాలు ఇచ్చిన : ఏసిపి మధు




సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా సిద్దిపేట ఏసీపీ మధు, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ట్రాఫిక్, సిద్దిపేట వన్ టౌన్ సిబ్బందితో కలిసి సిద్దిపేట పట్టణం ఓల్డ్ బస్టాండ్ నుండి ముస్తాబాద్ చౌరస్తా, విక్టర్ టాకీస్ చౌరస్తా, గాంధీ రోడ్, సుభాష్ రోడ్, ఓల్డ్ బస్టాండ్ వరకు హెల్మెట్ ర్యాలీ నిర్వహించారు. ఓల్డ్ బస్టాండ్ చౌరస్తా వద్ద హెల్మెట్ గురించి అవగాహన నిర్వహించారు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన వారికి గులాబీ పువ్వులు ఇచ్చి హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా, కృంగదీస్తుందని తెలిపారు. మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపినచో ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్ఐలు ఉమేష్, రఘు, సదాశివరావు, ట్రాఫిక్ సిబ్బంది, సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సిద్దిపేట పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..

జమ్మికుంట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: జమ్మికుంట పట్టణం కేంద్రంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించుకుని అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మిన్నజాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచినటువంటి ఆ మహనీయురాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోదురాలనీ అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహనీయురాలి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకరమైనటువంటి విషయమని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అమ్మ వెంకటేష్ యాదవ్, విద్యార్థులు మౌనిక, శిరీష, స్వప్న,శ్వేత, అనిత,శృతి, అనూష, తదితరులు పాల్గొన్నారు.



భారతదేశ సామాజిక ముఖచిత్రం కులం పునాదిగా ఏర్పడింది. ఈ నేపథ్యంలో అన్ని కులాలకు, తరగతులకు సమాజంలోని వివిధ వర్గాల మధ్య తీవ్ర అసమానతలను తగ్గించి, బలహీన వర్గాల సామాజిక, ఆర్థిక జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వాలను భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్నది. ఇందులో భాగంగానే ప్రాతినిధ్యం లేని, లేదా తక్కువగా ఉన్న వివిధ కులాలకు, తరగతులకు అవకాశాలు కల్పించేందుకు అనేక మార్పులను, చర్యలను ప్రభుత్వాలు తీసుకుంటూ వస్తున్నాయి. అనేక రకాలైన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణతో పాటు రిజర్వేషన్లను కూడా రాజ్యాంగం రచించిన పెద్దలు ఒక ఆసరాగా అణగారిన వర్గాల కోసం అందించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విద్య, ఉద్యోగాల్లో కొన్ని కులాలు తీవ్ర వెనుకబాటుకు గురవుతుండగా వారిని గుర్తించి, మిగతా వారితో సమానంగా అవకాశాలు కల్పించే ప్రయత్నమే రిజర్వేషన్ల ఏర్పాటు. దీనికి నేపథ్యం స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉన్నది. అప్పట్లోనే బ్రిటిష్ వారి కాలంలో 1881-1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో ఈ వెనుకబాటును గుర్తించి రిజర్వేషన్లు కల్పించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులను అధ్యయనం చేసిన రాజ్యాంగ ముసాయిదా కమిటీ అదే పద్ధతిని కాలానుగుణమైన మార్పులతో కొనసాగించాలని భావించింది. రాజ్యాంగంలోని అధికరణం 38 ప్రకారం ప్రభుత్వాలు సామాజిక క్రమాన్ని కాపాడటం ద్వారా ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి. సామాజిక న్యాయం, ఆర్థిక, రాజకీయ న్యాయాలు సాధించాలి. అది ప్రభుత్వాల బాధ్యత. రాజ్యాంగంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు చేర్చబడినాయి. అయితే అప్పటికీ ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించబడ లేదు. చంపకం దొరై రాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తమిళనాడులో బీసీ రిజర్వేషన్లు చెల్లవని తీర్పు ఇచ్చింది. దీనికి వ్యతిరేకంగా తమిళనాడు అంతటా నిరసనలు పెల్లుబుకాయి. పెరియార్ రామస్వామి నాయకర్ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున తమిళ ప్రజలు ఉద్యమించారు. దీంతో దిగొచ్చిన కేంద్రం 1951లో తొలి రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 15 (4), 16(4) లను రాజ్యాం గంలో చేర్చింది. ఈ క్రమంలో 1961లో రాష్ట్రాలు తమ సొంత సర్వేలు నిర్వహించి, రాష్ట్ర-నిర్దిష్ట ఓబీసీ జాబితాలను రూపొందించాలని భారత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిం ది. దానికనుగుణంగా ఉమ్మడి ఏపీలో ప్రయత్నాలు జరిగినా పాలకుల చిత్తశుద్ధి లేక విఫలమయ్యాయి. చివరగా అనంత రామన్ కమిషన్ 1970లో సమర్పించిన నివేదిక వల్ల తొలిసారి బీసీలకు రిజర్వేషన్లు దక్కాయి. ఇక కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల విషయానికి వస్తే మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం సామాజికంగా లేదా విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించడానికి, కేంద్ర సంస్థల్లో రిజర్వేషన్ల కోసం 1979 జనవరి 1 నాడు మండల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ 1980 డిసెంబర్ 31న ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దురదృష్టవశాత్తూ ఈ నివేదిక పదేండ్ల పాటు కాంగ్రెస్ పాలనలో కోల్డ్ స్టోరేజీలో పెట్టబడింది. మళ్లీ 1990లో నేషనల్ ఫ్రంట్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ఉండగా ఈ నివేదిక వెలుగుచూసింది. సుప్రీంకోర్టు క్లియరెన్స్ ఇవ్వడంతో 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్‌లో మండల్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని ప్రకటించారు. బీసీలకు కేంద్రం నియంత్రణలోని విద్యా సంస్థల్లో, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ప్రకటించి అమలుచేశారు. 1993, సెప్టెంబర్ 8 నుంచి కేంద్ర విద్యావకాశాలు, ఉపాధి రంగాల్లో ఓబీసీ రిజర్వేషన్లు అమలవుతున్నాయి. కుల, జనగణన అవసరం: భారతదేశంలో ఇప్పుడు లభిస్తున్న రిజర్వేషన్లకు స్వాతంత్ర్యానికి పూర్వం 1931లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్వహించిన కులగణన మాత్రమే ఆధారం. ఆ తర్వాత ఇప్పటివరకూ కేంద్రం మళ్లీ ఆ పనికి పూనుకోలేదు. 2018లో అప్పటి కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తాము 2019లో మళ్లీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్త కులగణన చేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత వారు అధికారంలోకి వచ్చినా మళ్లీ ఆ మాటే ఎత్తలేదు. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 మధ్య జరిగిన 5 జనాభా లెక్కల్లో అన్ని కులాలను లెక్కించారు. 1951లో నిర్వహించిన మొదటి జనాభా గణనలో, కులాన్ని లెక్కించరాదని జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఆదేశించింది. అయితే, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో చేర్చారు కాబట్టి ఎస్సీ, ఎస్టీలను లెక్కించేందుకు మినహాయింపు ఇచ్చారు. 1951 నుంచి ప్రతి జనగణనలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీలు) వారిని లెక్కించారు. అయితే అప్పటికే ఎస్సీ, ఎస్టీల అంత ఎక్కువ వెనుకబాటు కాకపోయినా మిగతా కులాల కన్నా వెనుకబాటుకు గురవుతున్న ఓబీసీల సమస్యలు తెరమీదికి వచ్చాయి. అయితే ఓబీసీ రిజర్వేషన్ల కోసం కులాలవారీగా, ప్రాంతాలవారీగా ఓబీసీల జనాభా లెక్కలు తప్పనిసరి. కాబట్టి భారత ప్రభుత్వం ఆ తర్వాత తొలిసారిగా వచ్చిన 2001 జనాభా లెక్కల ప్రకారం ఓబీసీలను లెక్కించి ఉండాలి. కానీ, అలా చేయలేదు. దీనివల్ల మొత్తంగా అన్ని రిజర్వేషన్లు కలిపి 50 శాతానికి మించినప్పుడు ఎవరో ఒకరు కోర్టుకు వెళ్తారు. విచారించిన కోర్టు ఓబీసీల కులగణన జరగలేదు కాబట్టి మొత్తంగా 50 శాతానికి దాటకుండా అందులోనే బీసీ రిజర్వేషన్లు సర్దుబాటు చేయాలని చెప్తూ వచ్చాయి. కాబట్టి ఓబీసీలకు తమ రిజర్వేషన్లు తమకు దక్కాలంటే కులగణన అనివార్యమవుతుంది. 2012లో ఉమ్మడి ఏపీ స్థానిక ఎన్నికల్లో వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో అయినా, 2022లో మధ్యప్రదేశ్ ఎన్నికలకు సంబంధించి సురేష్ మహాజన్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మధ్యప్రదేశ్ కేసులో అయినా సుప్రీంకోర్టు స్పష్టంగా ట్రిపుల్ టెస్ట్ ప్రకారం మాత్రమే బీసీ రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్పునిచ్చింది. అంటే%ా% 1.డెడికేటెడ్ బీసీ కమిషన్ రిజర్వేషన్ ప్రక్రియ పర్యవేక్షించేందుకు నియమించాలి. 2.బీసీల జనాభా నమోదు చేయాలి. వారి వెనుకబాటును నిరూపించగలగాలి. 3.మొత్తంగా రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదు. ఈ నేపథ్యంలో 2023 తెలంగాణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ చేసింది. ఇందులో భాగంగా బీసీలకు ఉపవర్గీకరణతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి తర్వాత అధికారంలోకి రావడం జరిగింది. ఆ మేరకు కాంగ్రెస్ చర్యలు తీసుకోవలసి ఉన్నది. బీసీ రిజర్వేషన్ల కోసం ఇదివరకే కోర్టులు సూచించిన మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం వల్ల చాలా జాప్యం జరిగింది. దాదాపు 12 నెలల కాలం వృథా కావడం జరిగింది. ఎట్టకేలకు ఏర్పర్చిన డెడికేటెడ్ కమిషన్ నిర్వహిస్తున్న సర్వేలో అనేక అంశాలు సరిచేసుకోవలసి ఉన్నది. ఇంకా ఎన్యుమరేటర్లు చాలా ఇండ్లకు రానట్టు తెలుస్తున్నది. అలాగే సమయాభావం ఉన్నందున ఎన్యుమరేషన్ నెమ్మదిగా జరగడం సరికాదు. కొన్నిచోట్ల కులగణన పత్రాలు రోడ్ల పక్కన కనిపిస్తుండటం ఆందోళనకరం. ప్రస్తుత బీసీల స్థితిగతుల నేపథ్యంలో వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ ముందడుగుకు ఈ కింది చర్యలు తీసుకోవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం కుల, జనగణనను పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకనే ఎన్నికలు నిర్వహించాలి. బీసీల వెనుకబాటుకు, జానాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రిజర్వేషన్ల మొత్తం పరిమితిని 50 శాతం దాటి పెంచేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ చేయాలి. బీసీ విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్ ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. సంక్షేమ హాస్టళ్లలో విద్య, వసతి, భోజనం మెరుగుపర్చాలి. శాసనసభలో మహాత్మా జ్యోతీబా ఫూలే విగ్రహం ఏర్పాటు చేయాలి. వివిధ సభల్లో బీసీల ప్రస్తుత ప్రాతినిధ్యం : స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు దాటుతున్నా నేటికీ బీసీల ప్రాతినిధ్యం ఎందులోనూ వారి జనాభా ప్రకారం లేవు. లోకసభలో ఓబీసీ ఎంపీలు (2024 ఎన్నిక తర్వాత) ప్రస్తుతం 138 (25.4 శాతం) మంది ఉన్నారు. గత ఎన్నికల్లో కానీ, అంతకు ముందు ఎన్నికల్లో కానీ ఎప్పుడూ వీరు ఇంతకన్నా తక్కువే ఉన్నారు. 2009లో 18 శాతం ఉండగా, 2014లో 20 శాతం, 2019లో 22.8 శాతం ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 21 శాతం మంది మాత్రమే ఓబీసీ వర్గానికి చెందినవారు. దేశంలోని ఏ ఎన్నిక తీసుకున్నా బీసీల ప్రాతినిధ్యం 20 నుంచి 25 శాతం లోపే. సమాజంలో 52 శాతం ఉన్న బీసీలు ఉమ్మడి ఏపీలో 294 మంది ఎమ్మెల్యేల్లో వీరి సంఖ్య ఏ రోజూ 40 మందిని దాటలేదు. 90 మంది ఉన్న కౌన్సిల్ సభ్యుల్లో 20 మందిని చేరలేదు. ఇక తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలలో కేవలం 22 మంది (18.5 శాతం) మాత్రమే కేటాయింపుల్లో ప్రాధాన్యం దక్కదు. 48 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో ఓబీసీల సంక్షేమానికి 2 వేల కోట్లు మాత్రమే కేటాయిస్తే ఓబీసీ సంక్షేమం, అభివృద్ధి ఎలా జరుగుతుంది? సమగ్రమైన కులాల వారీ డేటా లేకుం డా విద్య, ఉద్యోగాల్లో, రాజకీయ రంగా ల్లో వెనుకబాటును గుర్తించలేం. ఈ పరిస్థితి వల్ల రిజర్వేషన్లకు ప్రతిబంధకాలు ఏర్పడుతాయి. అలాగే బలహీన వర్గాల కోసం రాజ్యాంగబద్ధంగా నిర్దేశించబడిన సామాజిక న్యాయ విధానాలు సమర్థవంతంగా అమలు కావు. బీసీలకు సంబంధించినంత వరకు రాజ్యాంగం కులాలకు బదులుగా తరగతి అనే పదాన్ని ఉపయోగించినప్పటికీ, సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన వివిధ తీర్పులు వెనుకబడిన తరగతులను నిర్వచించడానికి కులాన్ని ప్రధాన ఆధారంగా పరిగణించాయి. తెలంగాణ జాగృతి విద్య, ఆర్థిక, రాజకీయంగా వెనుకబడిన వర్గాల, కులాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న సామాజిక సంస్థ. అసెంబ్లీలో బడుగుల సూర్యుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అనేక కార్యక్రమాలు, ఉద్యమ రూపాలు తీసుకొని విగ్రహాన్ని సాధించిన సంస్థ. తర్వాత మహిళా బిల్లు కోసం సైతం ఢిల్లీ వేదికగా అఖిల పక్షాల మద్దతు కూడగట్టడమే కాకుండా జంతర్ మంతర్‌వద్ద భారీ ధర్నా నిర్వహించింది. రాజకీయ రంగంలో నేటికీ నామమాత్ర ప్రాతినిధ్యానికే పరిమితమవుతున్న బీసీల కోసం హైదరాబాద్ సహా 5 చోట్ల రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి మద్దతు కూడగట్టింది. ఈ సందర్భంగా వివిధ కులసంఘాలు, బీసీ మేధావులు లేవనెత్తిన అనుమానాలు హేతుబద్ధమైనవి. వీటన్నింటినీ నివృ త్తి చేసి, సమర్థవంతంగా కులగణన చేయవలసిన అవసరం ఉన్నది. బీసీలకు స్థానిక సంస్థల్లో న్యాయమైన వాటా దక్కేదాకా సమష్టిగా రాజకీయ పార్టీల సంస్థల కృషి అవసరం. ఇప్పటికే 2011లో జతీయ జనాభా లెక్కల్లో భాగంగా సేకరించిన కులాల వారీ వివరాలు చెల్లుబాటు కానందున ఎక్కువ జాగ్రత్త అవసరమని మేము భావిస్తున్నాం. ఇటీవల బీహార్‌లో చేసిన కులగణన కూడా సాంకేతిక సమస్యలతో తాత్కాలికంగా అమలు కాలేదు. కాబట్టి ము న్ముందు చట్టసభల్లో, న్యాయస్థానాల్లో నిలబడేలా సాధికారిక సమగ్ర కులగణన జరపాలి. రాజకీయ రిజర్వేషన్లు : ఇక స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల విషయానికి వస్తే 1993 వరకు జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ఎక్కడా బీసీ రిజర్వేషన్లు లేవు. 73వ, 74వ సవరణల (1993) తర్వాత, రాజ్యాంగం పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఓబీసీలకు కూడా తొలిసారిగా రిజర్వేషన్లు కల్పించింది. ఇందుకు రాజ్యాంగంలో ఆర్టికల్ 243 (6) మరియు ఆర్టికల్ 243డీ (6) చేర్చబడ్డాయి. ఈ ఆర్టికల్స్ ప్రకారం షెడ్యూల్డ్ కులాలకు జనాభా దామాషా ప్రకారం, మహిళకు 33.33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు. ఇవి తప్పనిసరిగా ఇవ్వవలసినవి అని సూచించారు. కానీ, ఓబీసీలకు వచ్చేటప్పటికి రిజర్వేషన్లు ఎంత శాతమో చెప్పలేదు. వెనుకబడిన తరగతుల వారు ఆయా రాష్ట్రాలు ఇచ్చిన రిజర్వేషన్లు పొందాలని రాజ్యాంగంలో పొందుపరిచారు. దీనికనుగుణంగా ఉమ్మడి ఏపీలో పంచాయతీ రాజ్ చట్టం (1994) తీసుకువచ్చారు. కొన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ చట్టంతో స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 1994 నుంచి లభించడం ప్రారంభమైంది.

# గౌట్ ఉందా.. యూరిక్ యాసిడ్ లెవల్స్‌ను ఇలా తగ్గించుకోండి..!



మన శరీరంలో ఎప్పటికప్పుడు పేరుకుపోయే వ్యర్థాలను బయటకు పంపడంలో కిడ్నీలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. కిడ్నీలు మన శరీరంలోని రక్తాన్ని శుభ్రం చేస్తాయి. దీని వల్ల రక్తంలో ఉండే మలినాలు, టాక్సిన్లు ఎప్పటికప్పుడు బయటకు పోతుంటాయి. అయితే ఇందుకు గాను నీళ్లను సరిగ్గా తాగాల్సి ఉంటుంది. ఆరోగ్యవంతమైన జీవనశైలిని పాటించాలి. ఆహారపు అలవాట్లు కూడా సరిగ్గా ఉండాలి. అప్పుడే కిడ్నీలు సరిగ్గా పనిచేస్తాయి. అయితే ఇలాంటి సూచనలు పాటించకపోవడం లేదా పలు ఇతర కారణాల వల్ల కొందరిలో కిడ్నీలు సరిగ్గా పనిచేయవు. దీంతో వ్యర్థాలు పేరుకుపోతాయి. ముఖ్యంగా శరీరంలో యూరిక్ యాసిడ్ పేరుకు పోతుంది. ఈ యాసిడ్ నిల్వలు ఎక్కువవుతాయి. దీంతో అనేక రకాల సమస్యలు వస్తాయి. ముందుగా అక్కడ మొదలవుతుంది..: శరీరంలో యూరిక్ యాసిడ్ నిల్వలు పెరిగితే కిడ్నీ స్టోన్లు లేదా గౌట్ అనే సమస్యలు వస్తాయి. కిడ్నీ స్టోన్స్ గురించి అందరికీ తెలుసు. ఇక గౌట్ అంటే చిన్న చిన్న స్ఫటికాలు శరీరంలోని కీళ్లలో చేరుతాయి. అవి ఎక్కడ ఎక్కువ రోజుల పాటు ఉంటే పెద్ద స్ఫటికాలుగా మారుతాయి. దీంతో ఆ ప్రాంతంలో వాపులు, నొప్పులు వస్తాయి. ముఖ్యంగా ఈ సమస్య ముందుగా కాలి బొటన వేలి దగ్గర మొదలవుతుంది. తరువాత ఇతర కీళ్లలోనూ ఇలా కనిపిస్తుంది. అందువల్ల కాలి బొటన వేలి దగ్గర వాపు వచ్చినా లేక నొప్పి ఉన్నా వెంటనే అనుమానించాలి. అదే గౌట్ అయ్యేందుకు అవకాశం ఉంటుంది. గౌట్ సమస్య వచ్చేందుకు మద్యం సేవించడం, ప్రోటీన్లను అధికంగా తీసుకోవడం కూడా కారణాలుగా ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. అయితే శరీరంలో యూరిక్ యాసిడ్ నిల్వలను తగ్గించుకుంటే గౌట్ సమస్య నుంచి బయట పడవచ్చు. ఇక యూరిక్ యాసిడ్ నిల్వలను తగ్గించుకునేందుకు పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. చెర్రీలు..: చెర్రీ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించుకోవచ్చు. చెర్రీలను తింటుంటే శరీరంలో వాపులు, నొప్పులు తగ్గిపోతాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను తగ్గిస్తాయి. కనుక చెర్రీ పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ కనీసం గుప్పెడు చెర్రీ పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. అలాగే విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తింటుండాలి. ముఖ్యంగా నిమ్మ, నారింజ, పైనాపిల్, బొప్పాయి, కివి, జామ, క్యాప్సికమ్ వంటి ఆహారాలను తింటున్నా కూడా శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు తగ్గిపోతాయి. విటమిన్ సి యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. కనుక ఇవి ఉండే ఆహారాలను ఎక్కువగా తీసుకుంటుండాలి. డైట్ పాటించాలి..: యూరిక్ యాసిడ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు లేదా గౌట్ సమస్య ఉన్నవారు రోజూ నీళ్లను అధిక మోతాదులో తాగాలి. దీంతో కొత్తగా స్ఫటికాలు ఏర్పడవు. అలాగే ఉన్న స్ఫటికాలు కూడా కరిగిపోతాయి. దీంతో వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు ఉండే ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి. చికెన్, మటన్, చేపలు, గుడ్లు, పప్పు దినుసులను తీసుకోవడం తగ్గించాలి. లేదా పూర్తిగా మానేయాలి. యూరిక్ యాసిడ్ పూర్తిగా పోయే వరకు డైట్‌ను పాటించాలి. అదేవిధంగా మద్యం సేవించకూడదు, పొగ తాగకూడదు. పాలు, పాల ఉత్పత్తులను తీసుకోవడం కూడా తగ్గించాలి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల శరీరంలోని యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించుకోవచ్చు. దీంతో గౌట్ సమస్య నుంచి బయట పడవచ్చు.

# అందాల కశ్మీరం... మంచులో నిండిపాయెరా...



శ్రీనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాలు మంచు మయం అయ్యాయి. ఎటువైపు చూసినా కనుచూపు మేరలో హిమపా తం దర్శనమిస్తోంది. మంచు దుప్పటి కప్పుకున్న కాశ్మీర్ అందాలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. ఎక్కడ చూసినా పర్యాటకుల సందడే కనిపిస్తోంది. అదే సమయంలో భారీ మంచు వర్షంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా.. రైల్వే ట్రాకులపై భారీగా మంచు పేరుకుపోవడంతో పలు ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ దెబ్బతింది. దీంతో.. స్నో కట్టర్ అమర్చిన లోకోమో టివ్ ద్వారా ట్రాక్ క్లియరెన్స్ పనులు కొనసాగిస్తున్నారు రైల్వే అధికారులు. ట్రాకులపై పేరుకుపోయిన మంచును తొలగించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. మంచు కారణంగా పలు ప్రాంతాల్లో రైలు సర్వీసులను నిలిపివేశారు. ఈ క్రమంలోనే.. శ్రీనగర్ రైల్వే స్టేషన్‌లో మంచు పెద్దయెత్తున కురుస్తుండడంతో రైల్వే ట్రాకులు మంచుతో నిండిపోయాయి. దాంతో.. అలెర్ట్ అయిన ఇండియన్ రైల్వే టీమ్.. స్నో కట్టర్లతో రంగంలోకి దిగింది. రైలు ఇంజిన్లకు స్నో కట్టర్‌లను అమర్చి ట్రాకులపై నిలిచిన మంచును తీసివేస్తున్నారు. కంటిన్యూ హిమపాతం ఉన్నప్పటికీ.. రైల్వే కనెక్టివిటీకి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. శ్రీనగర్ రైల్వే స్టేషన్‌లో లోకోమోటివ్ స్నోకట్టర్‌లతో మంచు తొలగిస్తున్న దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. మరోవైపు.. ఎప్పటికప్పుడు మంచు తొలగిస్తుండడంతో జమ్మూ-శ్రీనగర్ హైవేపై వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. ఇక.. మరో రెండు రోజులపాటు మంచు భారీగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. కొండ ప్రాంతాలు, మైదాన ప్రాంతాల్లో దట్టమైన మంచు కురుస్తుందని వెల్లడించింది. ఎల్లుండి నుంచి జనవరి 6 మధ్యలో కశ్మీర్ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ హిమపాతం కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఇదిలావుం టే.. న్యూ ఇయర్ నేపథ్యంలో జమ్మూ కశ్మీర్‌లోని పూంచ్ సెక్టార్‌లో మంచు అందాల మధ్య పర్యాటకులు ఎంజాయ్ చేశారు.

# ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తానాలకు లోను కావొవద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు.



# ఉత్తర తెలంగాణలో..
# ఎన్నికల సందడి

కరీంనగర్,యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: త్వరలో జరగనున్న ఉత్తర తెలంగాణలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ, టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఓటర్లు 3,41,313 మంది, థర్డ్ జెండర్లు ముగ్గురు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు 25,921 మంది ఉన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు చేస్తున్న క్రమంలో ఇప్పటికే రెండు సార్లు ఓటర్ నమోదుకు అవకాశమిచ్చింది. తుది జాబితాను ప్రకటించి ఇదే జాబితాతో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఓటర్ల సంఖ్య క్రమంలో పట్టభద్రులకు సంబంధించి 499 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఓటర్లకు 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.ఓటరు నమోదులో కరీంనగర్ టాప్ లో నిలిచింది. పట్టభద్రులు, టీచర్ ఓటరు నమోదు లో రెండింటిలో కరీనీనగర్ జిల్లా వారే ఎక్కువ మంది ఉన్నారు. పట్టభద్రుల, టీచర్ల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 15 జిల్లాలుండగా పట్టభద్రుల ఓటరు నమోదులో కరీంనగర్ జిల్లాలో 69,657 మంది అత్యధిక పొందడానికి ఉత్సాహాన్ని చూపించారు. తిరిగి నవంబర్ 23వ తేదీ నుంచి డిసెంబరు 9వ తేదీ వరకు కొత్తగా నమోదుతో పాటు అభ్యంతరాలకు సమయం ఇవ్వడంతో కొత్తగా ఓటు నమోదు చేసుకోవడానికి పలువురు ముందుకొచ్చారుపక్షం రోజుల వ్యవధిలో పట్టభద్రులవి 28,111 ధరఖాస్తులు కొత్తగా చేరగా.. ఉపాధ్యాయుల పరంగా అదనంగా 5,054 మంది ఆసక్తిని చూపించారు. దీంతో మొత్తంగా పట్టభద్రుల ఓటర్ల దరఖాస్తుల సంఖ్య 3,86,690కి చేరింది. ఉపాధ్యాయ ఓటర్ల దరఖాస్తుల సంఖ్య 33,048కి పెరిగింది. మలి విడతలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 10 నుంచి పరిశీలించగా చాలా దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయి. పక్కాగా ఉన్న వాటిని మాత్రమే ఆమోదం తెలిపి తుది జాబితాను అధికారులు విడుదల చేశారు. ఇంకా ఎవరైనా నమోదు చేసుకునేవారుంటే షెడ్యూల్ వెలువడ్డాక నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యేవరకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించనున్నది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తప్పుల తడకగా ఉందని బిఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు సిద్దమైన సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. ఒక్కరి పేరు రెండు మూడు చోట్ల నమోదు అయిందని, అత్యధికంగా 8 చోట్ల ఓటర్ జాబితాలో ఉందన్నారు. అందుకు సంబంధించిన ఆధారాలను మీడియాకు విడుదల చేశారు. దీనిపై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఆధార్ ఆధారంగా పట్టభద్రుల ఓటర్ల జాబితా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

పడవేయడం వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుందని,దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయని,ఇలాంటి పనికి రాని ఎలక్ట్రానిక్ వెస్ట్ ను సరైన విధంగా తొలగించేందుకు ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ బాగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా పనికిరాని ఎలక్ట్రానిక్ డివైస్లను ఇళ్ళు, వ్యాపారులు, సంస్థల నుంచి సేకరించడం ,అలా సేకరించిన ఈ- వేస్ట్ అంతటిని వేరువేరుగా చేసి తిరిగి ఉపయోగించే వాటిని వేరుగా చేయడం ,వాటి అన్నింటిని ఎలాంటి ప్రమాదం లేకుండా భద్రతగా డిస్పోస్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో భాగంగా ఆయా పట్టణాలలో ఏర్పాటు చేసిన ఈ- వేస్ట్ ప్లాంట్ల పై అధ్యయనం చేసిన తర్వాత నల్గొండలో సైతం ఈ- వేస్ట్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె ఈ -వేస్ట్ మేనేజ్మెంట్ ప్రతినిధులతో సమీక్షించారు.ఇందులో భాగంగా ముందుగా ప్రజలకు ఈ- వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించడం, ఈ -వేస్ట్ రీసైకిలింగ్ చేయడం దాని ప్రాముఖ్యతను తెలియజేయడం వంటి అంశాలతో పాటు, ఇలా చేయడం వల్ల కలిగే లాభాలు, కాలుష్యాన్ని అరికట్టడం వంటివి చేయవచ్చని తెలిపారు.ఈ- వేస్ట్ ప్రతినిధి విజయ్ కుమార్, నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఈ -వేస్ట్ మేనేజ్మెంట్ నుండి జూనియర్ సైంటిస్ట్ రాజేష్, తదితరులు హాజరయ్యారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ

**- 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు**
**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మన జిల్లా విద్యార్థులు ఉత్తమమైన ఫలితాల సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో పదో తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన ప్రత్యేక కార్యాచరణను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక ప్రకారం విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యా ల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవా లని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పిల్లలకు స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని, విద్యార్థులకు ప్రతిరోజు నిర్దేశించిన కార్యచరణ ప్రకారం



సబ్జెక్టుల్లోని పాఠ్యాంశాల వారీగా పరీక్షలు నిర్వహించా లని, ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాతు గుడ్లతో భలే లాభాలు

### సంచార జీవనం గడుపుతున్న వలస జీవులు

కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: బాతు గుడ్లతో లాభాలు చేకూరుతున్నాయని నెల్లూరు జిల్లా కావలి కి చెందిన గోపి తెలిపారు. ప్రతి ఖరీఫ్ సీజన్ వరి కోతలు పూర్తి కాగానే ఈ వలస జీవులు నెల్లూరు జిల్లా కావలి నుండి ఉమ్మడి కమాన్ పూర్ మండలంలో ని చెరువుల కింద గల పొలాల్లో తమబాతులను పెంచడం జరుగుతుంది. కాగా ఈ బాతులు పెంచేవారు వరి కోతలు కాగానే తెలంగాణ జిల్లాలోని పలు గ్రామాల్లోని పొలిమేరలో గల పొలాల్లో వీళ్ల చిన్న గుడారాలు వేసుకొని విద్యుత్ లేకుండానే సోలార్ సహాయంతో జీవనం కొనసాగిస్తారు. ప్రతి సంవత్సరం పెద్దపల్లి జిల్లాలోని చాలా గ్రామాల్లో ఈ వలస జీవులు వచ్చి నెల రోజులపాటు ఉండి వెళ్తుంటారు. కాగా ఆయా గుడ్లను కలకత్తా ప్రాంతానికి ఎగుమతి చేయడం జరుగుతుందని గోపి తెలిపారు. ప్రస్తుతం గుడ్ల ధరలు ఎగుడుదిగుడు ఉంటుందని ఒక్కోసారి లాభాలు వస్తాయని ఒక్కోసారి నష్టం చవి చూడాల్సి వస్తుందని తెలిపారు. ఈ బాతులు ఆరు నెలల వయసు నుండి చివరి దశ వరకు గుడ్లు పెట్టడం జరుగుతుంది. ఆయా గుడ్లను కలకత్తా ప్రాంతంలో మరియు ఇతర ఇతర ప్రాంతాల్లో తినేతందుకు మరియు మందులు తయారీ



కంపెనీల్లో వాడడం జరుగుతుందని ఆయన తెలిపారు.
గోపి కావలి నెల్లూరు జిల్లా. : బాతులతో సంచార జీవనం గడిపి బాతులను పెంచుకోవడం జరుగుతుందని అలాగే నీరు నీరు బాగున్నచోట్ల ఈ బాతులను వచ్చి ఆయా ప్రాంతాల్లో మేత ఉన్నచోట పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. సంవత్సరానికి నాలుగు లక్షల నుండి ఐదు లక్షల వరకు లాభం చేపడుతుందని ఒక్కోసారి ధరలు లేక నష్టం కూడా బాటిల్లుతోందని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కొనసాగింపు



గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమిదని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు: రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## నల్లగొండ జిల్లా చెస్ టోర్నమెంట్

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11,15. బాల, బాలికలకు చెస్ టోర్నమెంట్ జనవరి 5న నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి, గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలు అండర్ 11, 15 బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి షీల్డ్స్, మెడల్స్తో పాటు ప్రశంస పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. చదరంగ కార్యక్రమాలు పాల్గొని వారికి ఉచిత భోజన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని పత్రిక ప్రకటనలో తెలిపారు.

## క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

### ఎమ్మెల్యే పాయంకు వినతిపత్రం అందించిన వాకర్స్ కమిటీ



మణుగూరు, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 : పట్టణంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానం వాకర్స్ కమిటీ వారు శుక్రవారం పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ క్రీడా మైదానంలో కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని, జీవన శైలిని మెరుగుపరచడమే లక్ష్యంగా రూపొందించ బడుతోందన్నారు. ఉదయం, సాయంత్రం గ్రౌండ్లో నడకకు వచ్చే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్నేహ శీలి క్రీడలు ఆడుతూ, ఆర్మీ, పోలీస్ సెలెక్షన్ కోసం నిరుద్యోగ యువత ప్రతీ నిత్యం గ్రౌండ్లో నిత్య సాధన చేస్తున్నారని వారు తెలిపారు. చుట్టూ కాంపౌండ్ వాల్ లేక అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారి గ్రౌండ్ అంతా బీరు, మందు బాటిల్లతో నిండి పోతుందన్నారు. కాంపౌండ్ వాల్ నిర్మాణం చేస్తే మైదానానికి భద్రత, పర్యావరణాన్ని కాపాడడం, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా నిరోధించేందుకు ఉపయోగ పడుతుందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని వయసుల వారికి అందుబాటులో ఉండే జిమ్ పరికరాలు అన్ని వయస్సుల వారికి వ్యాయామం చేయడానికి, శరీర దృఢత్వానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడం, ప్రశాంతత, ఆరోగ్య పరిరక్షణ, ప్రజల మధ్య సామాజిక సంబంధాలను మెరుగు పరిచి సమాజ బంధాన్ని బలపరిస్తుందని తెలియజేశారు. విన్నపాలు విన్నవించగానే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించి త్వరలోనే కాంపౌండ్ వాల్, ఓపెన్ జిమ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినందుకు వాకర్స్ కమిటి వారి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హీరో షోరూం వి. భాస్కర్ రెడ్డి, సామా శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామమూర్తి, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, అశోక్ రెడ్డి, శంకర్ రెడ్డి, కురిమెల్ల శ్రీనివాస్, కనుకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

కమాన్ పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3: కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శుక్రవారం సావిత్రి బాయి పూలే 194 వ జయంతి వేడుకలను రాణవేన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. మహిళలను అక్షరాస్యులను చేయడం కోసం ఆమే తన జీవితాన్ని త్యాగం చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి సత్యనారాయణ, పిల్లి చంద్రశేఖర్, నల్లవెల్లి శంకర్, నీలం శ్రీనివాస్, దాసరి రామస్వామి, నక్క శంకర్, అంబటి కనకయ్య, దాసరి రామచంద్రం, కమ్మగోని మల్లయ్య, ఇనగంటి మురళి మనోహర్ రావు, జంగపెల్లి లక్ష్మణ్, రెడ్డి శేఖర్, మట్ట నర్సయ్య, గుర్రం లక్ష్మీమల్లు, చిప్పకుర్తి అరవింద్, గంట శ్రీనివాస్, కుక్క రవీందర్, మల్లారపు అరుణ్ కుమార్, సామ్రాట్ రాజేష్, భూంపెల్లి రాజయ్య, యూసుఫ్ లల్లూ, మట్ట రాజయ్య, చాట్ల రాయామల్లు, రాణవేణ రమేష్, కాస రవి, ఆకుల రాజయ్య, పంబాల రాజేశం, ఇనగంటి ప్రభాకర్ రావు, గర్రెపల్లి వెంకన్న, బంగారు గట్టయ్య, మల్యాల చిన్న తిరుపతిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**తిరుపతి యదార్థవాది ప్రతినిధి, జనవరి 03:** విదేశాల నుంచి సంతాన ఉత్పత్తి కోసం రెండు నెలలు సుదూర ప్రాంతం ప్రయాణించి తిరుపతి జిల్లా దొరవారిసత్రం సమీపంలోని నేలపట్టుకు చేరుకుంటాయి ఫ్లెమింగో పక్షులు. అయితే, ఆదరించాల్సిన ప్రభుత్వం వాటి పట్ల గత ఏడేళ్లుగా నిర్లక్ష్యం వహిస్తుండడంతో పక్షుల రాక సంఖ్య తగ్గింది. 2017–18లో దాదాపు 40 వేల వివిధ రకాల పక్షులు నేలపట్టుకు విచ్చేసి సందడి చేసేవి. వాటికి ఆహారం సరిగ్గా లేకపోవడం, అనువైన గూడు ఏర్పాటు చేయకపోవడంతో ఏటా తగ్గుతూ వచ్చాయి. ఈ ఏడాది పక్షుల సంఖ్య 25,275కు తగ్గిపోయింది. దాదాపు 15 వేల పక్షులు తగ్గాయని వైల్డ్‌లైఫ్ అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో నేలపట్టుకు చేరుకున్న పక్షులు గూళ్లలో గుడ్లు పెట్టి తమ పిల్లల్ని పొదిగించుకుని, కొంత పెద్దయిన తరువాత తిరిగి ఆయా ప్రాంతాలకు వెళ్లిపోవడం ఆనవాయితీ. ప్రభుత్వం చేపపిల్లల్ని సైతం వదలకపోవడంతో పులికాట్ సరస్సుకు వెళ్లి చేపలు, నత్తలు, రొయ్యలు తెచ్చుకొని తమ పిల్లల్ని పోషించుకుంటున్నాయి. ఫ్లెమింగో పండుగ నిర్వహణకు రూ.6 కోట్ల నుంచి రూ.8 కోట్లు ప్రకటించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ప్రతిపాదన పంపించగా ప్రభుత్వం నుంచి ఇంకా తేదీలను ఖరారు చేయకపోవడం గమనార్హం. నైజీరియా, సైబేరియా, బర్మా, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, కెజికిస్తాన్, నేపాల్, ఖాట్మండ్ తదితర దేశాల నుంచి ఈ వలస పక్షులు తిరుపతి జిల్లా నేలపట్టుకు వస్తుంటాయి. సెప్టెంబర్ నుంచి ఈ ప్రాంతానికి వచ్చి సంతాన ఉత్పత్తి చేసుకుని తిరిగి మార్చి, ఏప్రిల్‌లో తిరిగి వెళుతుంటాయి. ఎనిమిది నెలల పాటు ఆ దేశాల్లో మంచు విపరీతంగా ఉండి నీళ్లు గడ్డ కట్టుకుపోయి ఉండడంతో ఆహారం కోసం మన దేశానికి వలస వస్తాయి. ప్రస్తుతం పెలికాన్లు 16 వేలు, నత్తగుల్ల కొంగలు 5 వేలు, తెల్లకంకనాయులు 1,150, తెడ్డుముక్కు కొంగలు 175, నీటికాకులు 3 వేలు వచ్చి ఉన్నాయి. ఫారెస్టు వైల్డ్‌లైఫ్ అధికారులు పెట్టిన గూళ్ల ప్రకారం వీటిని లెక్కిస్తుంటారు. ఒక గూడులో ఆడ, మగ పక్షులు, నాలుగు పిల్లలు ఉంటాయి. ఈ ప్రకారం లెక్కలు తీస్తుంటారు. **ఏటా నిధుల నిర్లక్ష్యం:** సెప్టెంబర్‌లోనే ఫ్లెమింగో పక్షుల ఆహారానికి 2 లక్షల చేప పిల్లలను వదలాలని అధికారులు ప్రతిపాదనలు తయారు చేసినా నిధుల కేటాయింపు లేదు. ఈ పండుగ కోసం మన రాష్ట్రంతోపాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఇతర ప్రాంతాల నుంచి ప్రకృతి ప్రేమికులు వస్తుంటారు. తాజాగా జనవరి 1న 16 వేల మంది వచ్చారు. ఈ మూడు రోజుల పండుగకు ఐదు లక్షల మందిపైనే వస్తారని అంచనా.

జిల్లాల్లోని భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉన్నట్లు కేంద్ర భూగర్భ జలాల మండలి (సీజీడబ్ల్యూబీ) వెల్లడించింది. 20 శాతం నమూనాల్లో అనుమతించదగినదాని కన్నా ఎక్కువ నైట్రేట్ ఉన్నదని గుర్తించినట్లు తెలిపింది. నైట్రేట్ కాలుష్యం వల్ల పర్యావరణం, ప్రజారోగ్యం దెబ్బతింటాయి. ముఖ్యంగా నైట్రోజన్ ఆధారిత ఎరువులు, పశువుల పెంటలను ఉపయోగించే వ్యవసాయ ప్రాంతా లపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుంది. 9.04 శాతం నమూనాల్లో ఫ్లోరైడ్ స్థాయిలు సురక్షిత పరిమితి కన్నా అధికంగా ఉన్నట్లు, 3.55 శాతం నమూనాల్లో ఆర్సెనిక్ కాలుష్యం ఉన్నట్లు సీజీడబ్ల్యూబీ విడుదల చేసిన వార్షిక భూగర్భ జలాల నాణ్యత నివేదిక–2024 తెలిపింది. నైట్రేట్‌స్థాయిలు 40శాతానికిపైగానమూనాల్లో కనిపిం చిన రాష్ట్రాలు రాజస్థాన్, కర్ణాటక, తమిళనాడు కాగా, మహారాష్ట్రలో 35.74 శాతం,



తెలంగాణలో 27.48 శాతం, ఆంధ్ర ప్రదేశ్‌లో 23.5 శాతం, మధ్య ప్రదేశ్‌లో 22.58 శాతం నమూనాల్లో నైట్రేట్ అధికంగా కనిపించింది. ఉత్తరప్రదేశ్, కేరళ, జార?ండ్, బీహార్ రాష్ట్రాల్లో నైట్రేట్ స్థాయి తక్కువగా ఉంది. సురక్షిత పరిమితి పరిధిలో ఉన్న రాష్ట్రాలు అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, గోవా, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్. నైట్రేట్ స్థాయులు మితిమీరితే శిశువుల్లో బ్లూ బేబీ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. ఈ నీరు తాగడానికి సురక్షితమైనది కాదు. భూగర్భ జలాల్లో నైట్రేట్ అత్యధికంగా ఉన్న జిల్లాలు దేశవ్యాప్తంగా 15 కాగా, వీటిలో తెలంగాణలోని రంగారెడ్డి, ఆదిలాబాద్, సిద్ధిపేట, ఏపీలోని పల్నాడు ఉన్నాయి.

# స్విస్ లో కూడా బురఖా బ్యాన్

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3 :** స్విట్జర్లాండ్‌లో బహిరంగ ప్రదేశాల్లో బురఖా ధరించడంపై నిషేధం అమల్లోకి వచ్చింది. ప్రజలు తిరిగే ప్రైవేట్ భవనాల్లో కూడా బురఖా నిషేధించబడుతుంది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి 1,000 స్విస్ ఫ్రాంక్‌లు (రూ. 96,947) జరిమానా విధించబడుతుంది. ఈ నిర్ణయాన్ని ముస్లిం సంస్థలు, హక్కుల కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2021లో జరిగిన దేశవ్యాప్త ప్రజాభిప్రాయ సేకరణలో, 51 శాతం మంది బురఖా నిషేధానికి అనుకూలంగా ఓటు వేశారు. ఈ నిర్ణయాన్ని అక్కడి పార్లమెంట్ కూడా ఆమోదించింది. దాదాపు 8.85 మిలియన్ల జనాభా కలిగిన స్విట్జర్లాండ్‌లో, ముస్లింలు 5 శాతం ఉన్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం, బహిరంగ ప్రదేశాల్లో ముఖాన్ని కప్పి ఉంచడం నిషేధించబడింది, ఈ నిబంధనను ఉల్లంఘిస్తే వెయ్యి స్విస్ ఫ్రాంక్‌ల (దాదాపు రూ. 96 వేలు) జరిమానా విధించబడుతుంది. స్విట్జర్లాండ్‌లో 2021 ప్రజాభిప్రాయ సేకరణలో ఆమోదించబడిన ఈ నిషేధాన్ని ముస్లిం సంస్థలు విమర్శించాయి. విశేషమేమిటంటే, 2009లో దేశంలో కొత్త మినార్ల నిర్మాణాన్ని నిషేధించిన గ్రూపునే బురఖాపై నిషేధం విధించింది. 2021లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో స్విట్జర్లాండ్‌లో 51.21 శాతం మంది ప్రజలు ఈ నిషేధానికి మద్దతుగా ఓటు వేశారు. మితవాద స్విస్ పీపుల్స్ పార్టీ దేశంలో బురఖా నిషేధాన్ని ప్రతిపాదించింది, ఇది దేశ సాంస్కృతిక విలువలు, ప్రజా భద్రతను కాపాడుతుందని వాదించింది. దీని తరువాత, 2022 సంవత్సరంలో దేశ జాతీయ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఆమోదించింది. దీని ప్రకారం, బహిరంగ ప్రదేశాలు, కార్యాలయాలు, దుకాణాలు, రెస్టారెంట్లలో మహిళలు తమ ముఖాలను పూర్తిగా కప్పి ఉంచడం నిషేధించబడింది. బురఖా నిషేధానికి సంబంధించి స్విస్ ప్రభుత్వం విమానాల్లో లేదా దౌత్య, కాన్సులర్ ప్రాంగణాల్లో బురఖా నిషేధం వర్తించదని స్పష్టం చేసింది. ఇది కాకుండా, మతపరమైన ప్రదేశాలు, ఇతర పవిత్ర ప్రదేశాలలో ఒక వ్యక్తి తన ముఖాన్ని కప్పుకోవడానికి కూడా అనుమతించబడతారు. ఆరోగ్యం, భద్రతా కారణాలు, సాంప్రదాయ ఆచారాలు లేదా వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఫేస్ కవర్లు అనుమతించబడతాయని ప్రభుత్వం తెలిపింది. కళాత్మక లేదా వినోద కారణాలతో పాటు ప్రకటనల ప్రయోజనాల కోసం వారికి ఈ ఆమోదం మంజూరు చేసింది. సెప్టెంబరు 2022లో కొంతమంది ముస్లిం మహిళలు ధరించే బురఖా వంటి ముఖ కవచాలను నిషేధించాలని స్విట్జర్లాండ్ పార్లమెంటు దిగువ సభ ఓటు వేసింది. జాతీయ కౌన్సిల్ ఈ చట్టానికి వ్యతిరేకంగా 29 ఓట్లతో పోలిస్తే 151 ఓట్లతో ఆమోదించింది. అనేక ముస్లిం సంస్థల అభ్యంతరాలు ఉన్నప్పటికీ రైట్–వింగ్ స్విస్ పీపుల్స్ పార్టీ ఈ చట్టం కోసం ముందుకు వచ్చింది. ఇలా చేయడంలో స్విట్జర్లాండ్ మొదటి దేశం కాదు, ఐరోపాలోని బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్ వంటి దేశాలు కూడా ఇలాంటి ఆంక్షలు విధించాయి. అయితే, ఈ యూరోపియన్ దేశాలలో మత స్వేచ్ఛకు సంబంధించి చాలాసార్లు ప్రశ్నలు తలెత్తాయి. ప్రజా భద్రత పేరుతో చేసిన ఈ చట్టాల ద్వారా ముస్లిం మహిళలపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు.

# రైతు భరోసా... సెల్ఫ్ డిక్లరేషన్



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 03:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను ఈ నెలలోనే అమలు చేయడానికి సిద్ధమయింది. సంక్రాంతికి రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేయడంతో అందుకు తగినట్లుగా విధివిధానాలను నిర్ణయించే పనిలో ఇటు అధికారులు, అటు మంత్రి వర్గ ఉప సంఘం ఉంది. అయితే ఇప్పటికే కొన్ని విధివిధానాలు ఖరారయ్యాయని చెబుతున్నారు. సంక్రాంతి నుంచి విడతల వారీగా నిధులను జమ చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతుంది. తొలి విడత నిధులను 7,500 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్లాన్ చేస్తుంది. అయితే సాగు చేస్తున్న రైతులందరికీ రైతు భరోసా ను తొలుత విడుదల చేయాలన్న ఆలోచనలో ఉంది.. అదే సమయంలో కొన్ని ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నట్లు తెలిసింది. రైతు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలన్న షరతు విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తన భూమిలో ఏ పంటను సాగు చేస్తున్న విషయాన్ని రైతు డిక్లరేషన్ ద్వారా తెలియాచేయాల్సి ఉంటుంది. దీని ఆధారంగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఎంత మేరకు రైతు సాగు చేశారో అంత వరకే రైతు భరోసా నిధులు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించిందని, మంత్రి వర్గ ఉప సంఘం కూడా ఈ రకమైన ప్రతిపాదనకు ఓకే చెప్పిందన్న వార్తలు వస్తున్నాయి. ఏదో ఒక పంట వేసి భూమిని సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులను తొలుత జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల జరిగే మంత్రివర్గ సమావేశంలో... అదే సమయంలో మిగిలిన వారి విషయం తర్వాత ఆలోచించవచ్చని తెలిపింది. సాగు కాని భూములకు రైతు భరోసా నిధులు ఇవ్వడం అనవసరమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. సాగు కాని భూములకు రైతు భరోసా నిధులను జమ చేస్తే అది ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని రేవంత్ రెడ్డి కూడా అభిప్రాయపడుతున్నారు. శాటిలైట్, ఇమేజ్ రిమోట్ సెన్సింగ్ సాయంతో సాగు విస్తీర్ణంపై ఒక క్లారిటీ వస్తుందని, దాని ప్రకారమే నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం సూత్రప్రా యంగా నిర్ణయించినట్లు సమాచారం. జనవరి 2 వతేదీన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశమై దీనిపై నిర్ణయం తీసుకుంటుంది. ఈ నెల 4వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలపై నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలిసింది.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి



**గుమ్మడిదల యదార్థవాది ప్రతినిధి, జనవరి 03:** బాలానగర్ మెదక్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి అడవి శివారు.. బాలానగర్ మెదక్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం సమయంలో నర్సాపూర్ వైపు నుంచి వస్తున్న షిఫ్ట్ కారు దాని ఎదురుగా ప్రయాణిస్తున్న ఆటోను, బాలానగర్ వైపు నుండి నర్సాపూర్ వస్తున్న మరో ఆటోను అతివేగంతో ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ఘటనలో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ కి చెందిన మనీషా, మెదక్ జిల్లా రుస్తుం పేటకు చెందిన దూది ఐశ్వర్య, కుత్బుల్లాపూర్ సూరారం కు చెందిన మరో వ్యక్తి మృతి చెందినట్లు సమాచారం. మరో ఐదుగురికి తీవ్రంగా గాయాలు అవడంతో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న గుమ్మడిదల పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# విద్యకు విఘాతం



దేశంలో నూరుశాతం అక్షరాస్యత సాధించటంపై పాలకులు ఏళ్ల తరబడి ఘనంగా మాట్లాడుతున్నా– ఇప్పటికీ కోట్లాదిమందికి విద్య అందని ద్రాక్షగానే ఉంది. పాలకుల చిత్తశుద్ధి లేమి, పోతపోసిన నిర్లక్ష్యం సామాన్యులకు చదువుని దూరం చేస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఈ సత్యాన్ని అనేక అధ్యయనాలూ, గణాంకాలూ వెల్లడి చేస్తున్నా కట్టుదిట్ట కార్యాచరణ చేపట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయి. పట్టుదలతో పనిచేస్తున్న రాష్ట్రాల్లో తప్ప మిగతా అన్నిచోట్లా బడికి దూరమవుతున్న పిల్లల సంఖ్య పెరుగుతోంది. తాజాగా వెలువడ్డ ఒక అధ్యయనంలో– కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు విద్యాభివృద్ధిలో ఉన్నత స్థానంలో ఉండగా, ఎన్డీఏ పాలనలోని బీహార్, అసోం, గుజరాత్, హర్యానా అట్టడుగున ఉన్నాయి. కేరళలో బాలురు, బాలికలు ప్రాథమిక విద్యలో ఎంతమంది చేరితే అంతమందీ మాధ్యమిక విద్యను పూర్తి చేస్తున్నారు. బీహార్లో 100 మందిలో 40.3 మంది మాత్రమే మాధ్యమిక విద్యను దాటుతున్నారు. హర్యానా, గుజరాత్, అసోం వంటి రాష్ట్రాలు 2019తో పోలిస్తే 2024 నాటికి దిగజారినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానం వైపు నడిపించే సాధనంగా విద్య తోడ్పడుతుంది. ఈ అవగాహన సమాజంలోని అన్ని తరగతుల్లోకి ప్రభవించినా– అనేకమందికి ఇప్పటికీ సామాజిక, ఆర్థిక కారణాలు విద్యను అందుకోవటానికి ఆటంకంగా ఉన్నాయి. వాటిని నిర్ద్వంద్వంగా దూరం చేసి, 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ నిర్బంధ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. కానీ, చిత్తశుద్ధి లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారవాద ఆర్థిక విధానాలను అవలంబించి, విద్యారంగాన్ని ప్రైవేటు బాట పట్టించాయి. నలభై ఏళ్ల క్రితం నిర్మించుకున్న ప్రభుత్వ విద్యారంగాన్ని ఏమాత్రం విస్తరించకుండా, ఉన్న విద్యాసంస్థలను నిర్వీర్యం చేశాయి. ఏళ్ల తరబడి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయకుండా, మౌలిక వసతులు కల్పించకుండా సర్కారు బడులను బలహీనపర్చిబీ ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థల ఎదుగుదలకు కారణమయ్యాయి. అధ్యయన కమిటీలు, కమిషన్లు చేసిన సిఫార్సుల మేరకు కొన్ని కంటితుడుపు చర్యలు చేపట్టినా– బలహీనపర్చే కుట్రను కొనసాగిస్తూనే ఉన్నాయి. గత ముప్పరు ఏళ్లుగా ఏలికలు అనుసరించిన సంస్కరణలు యావత్తూ ప్రభుత్వ విద్యారంగానికి పాడె కట్టే దిశగానే సాగాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఏడాదికేడాది విద్యార్థి ప్రవేశాలు తగ్గిపోతుండడం నిర్వీర్య పర్వానికి ఆనవాలు. ఈ ఏడాది 1 %–% 10 తరగతుల మధ్య రెండు లక్షల మంది విద్యార్థులు బడికి దూరమయ్యారన్న లెక్క ఆందోళన కలిగించే పరిణామం. ప్రాథమిక పాఠశాలల్లోని 3 పైబడిన తరగతులను హైస్కూళ్లలో విలీనం చేయడం, ఉన్న ఫళాన ఆంగ్ల మాధ్యమాన్ని రుద్దటం, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవటం వంటి చర్యలన్నీ ఈ డ్రాపౌట్లకు కారణం. అంతకంతకూ పెరుగుతున్న కుటుంబ జీవన వ్యయాన్ని అందుకోవటానికి అల్పాదాయ కుటుంబాల్లోని 13 ఏళ్లు దాటిన పిల్లలు పనుల్లోకి మళ్లటం కూడా ఈ మధ్యకాలంలో ఎక్కువగానే కనిపిస్తోంది. బహుశా ఇలాంటి కారణాల వల్లనే మన రాష్ట్ర పాఠశాలల్లో సగటున రోజువారీ గైర్హాజరు 24.3 శాతంగా ఉంటోంది. నాలుగో వంతు విద్యార్థులు రోజూ బడికి రాలేని పరిస్థితి ఉన్నదంటే– మన విద్యాప్రమాణాల స్థాయి ఏమేరకు ఉన్నదో అర్థం చేసుకోవొచ్చు! మన రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో 2021 %–% 22లో 45 లక్షల మంది విద్యార్థులు ఉంటే– ఆ సంఖ్య ఈ విద్యాసంవత్సరం 38 లక్షలకు పడిపోయింది. చదువుకోవటం అనేది ఆర్థికంగా కానీ, సామాజికంగా కానీ భారంగా మారినప్పుడు ఆ ప్రభావం ఎక్కువగా బాలికా విద్యపైనే పడుతోంది. దేశంలో ప్రతి ఐదుగురు అమ్మాయిల్లో ముగ్గురు మాత్రమే ఇంటర్మీడియట్‌లో అడుగు పెడుతున్నారు. వందమందిలో 40 మంది బాలికలు పదో తరగతితోనే చదువు ఆపేసి, పనుల్లో చేరటమో, వివాహబంధంలోకి వెళ్లటమో జరుగుతోంది. పాలకులు భేటీ బచావో అని నినాదాలతో హోరెత్తించటం కాదుబీ అమ్మాయిలను విద్యావంతులను చేయాలి. అందరికీ చదువు అందించటం తమ కనీస బాధ్యతగా గుర్తెరగాలి. 1966లోనే కొఠారి కమిషన్ సిఫార్సు చేసినట్టు జాతీయాదాయంలో ఆరు శాతాన్ని విద్యారంగానికి కేటాయించాలి. ఉదారవాద విధానాలకు స్వస్తి చెప్పి, ప్రభుత్వరంగ విద్యాసంస్థలను బలోపేతం చేయటం ద్వారానే అందరికీ విద్య అన్న విధానం ఫలిస్తుంది.

## పీ. ఆర్ టీ. యూ క్యాలెండర్ ఆవిష్కరణ..!

**కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 3:** పీ. ఆర్. టీ. యూ టీ. ఎస్ కమాన్ పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల విద్యాధికారి ఇల్లందుల విజయకుమార్ చేతుల మీదుగా ఆ సంఘం జిల్లా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షుడు గసిగంటి రమేష్, ప్రధానకార్యదర్శి వేగోలపు సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాంపల్లి రాజ్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మెరుగు రాజమౌళి మరియు సంఘ రాష్ట్ర, జిల్లా, మండల భాద్యులు మరియు సంఘ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# మగాళ్లు శృంగారం చేయకండి



చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.

# నాన్న అలా అంటాడనుకోలేదు : కీర్తిసురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.

# ఏడాదిలోనే మహేష్‌బాబు సినిమా

రాజమౌళితో సినిమా అంటే ఎంత పెద్ద స్టార్ అయినా సై అనాల్సిందే. ఆ కాంబినేషన్ ఫ్యాన్స్‌కు పండగ. అయితే హీరో మాత్రం మినిమం మూడేళ్లు మరో పని లేకుండా లాక్ అయిపోవాల్సిందే. జక్కన్నతో సినిమా అంటే మరో మూడేళ్లు అభిమాన హీరో తెరపై కనిపించడనే భయం అభిమానులకు ఉంటుంది. రాజమౌళితో సినిమా ఫిక్సయితే, మినిమం మూడు నాలుగేళ్లు ఆ సినిమాకే అంకితం అయిపోవాలి. పండగలకు, ఇతర సెలబ్రేషన్‌లకు ఫస్ట్ లుక్, టీజర్, గ్లింప్స్ అంటూ ఏ హడావిడి ఉండదు. హీరోలు కూడా జక్కన్కన కండీషన్స్‌కు రెడీ అయిపోతారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళితో ఓ సినిమా చేస్తున్నాడు. ఇది సూపర్‌స్టార్ ఫ్యాన్స్ అందరికీ సంబరమే. ఇప్పుడు మూడేళ్లు మహేశ్ జక్కన్న కాంపౌండ్‌లో లాక్ అయిపోయాడనే భయం వాళ్లలో ఉంటుంది. అయితే తాజాగా రామ్ చరణ్ మాటలు మహేష్ అభిమానుల చెవుల్లో అమృతం నింపినట్లయింది. 'అన్నీ అనుకొన్నట్టు కుదిరితే.. ఏడాదిన్నరలో మహేష్ సినిమా వచ్చేస్తుంది' అంటూ 'గేమ్ ఛేంజర్' ట్రైటర్ ఈవెంట్‌లో రామ్‌చరణ్ చెప్పారు. తను తెలిసి చెప్పాడో, తెలియక చెప్పాడో తెలీదు కానీ, 'చరణ్ మాటలు నిజమైతే సూపర్‌గా ఉంటుంది' అని ఫ్యాన్స్ దేవుళ్లను మొక్కేస్తున్నారు. అయితే చరణ్ మాటలను అంత లైట్ తీసుకోవలసిన పని లేదు. రాజమౌళి ప్లానింగ్ గురించి చరణ్‌కు బాగా తెలుసు. 'బాహుబలి', 'ఆర్.ఆర్.ఆర్' సినిమాల్లాగా మహేష్ సినిమా లేట్ కాకపోవొచ్చన్నది ఇన్ సైడ్ వర్గాల మాట. సినిమా థియేటర్లు ఈసారి రాజమౌళి ప్రీ ప్రొడక్షన్‌కి చాలా టైమ్ తీసుకున్నారు. ప్రొడక్షన్ మాత్రం చక చక పూర్తి చేయాలన్నది ఆయన ప్లాన్. నిజానికి లాక్ డౌన్ లేకపోతే 'ఆర్.ఆర్.ఆర్' కూడా చాలా త్వరగా పూర్తయ్యేది. కరోనా వల్ల ఆ సినిమా లేటయింది. 2026 చివర్లో మహేష్ ఎస్ఎస్ఎంబీ29 చిత్రాన్ని విడుదల చేయాలన్నది రాజమౌళి ప్లాన్. అయితే ఈ విషయాన్ని ఆయన బయటకు చెప్పడం లేదు. ఎందుకంటే ఓ రిలీజ్ డేట్ చెప్పడం, అది చేయి జారిపోవడం, మరో రిలీజ్ డేట్ ప్రకటించడం.. ఇలా కన్‌ఫ్యూజన్ సృష్టించడం జక్కన్నకు ఇష్టం లేదు. 'ఆర్.ఆర్.ఆర్'కు రిలీజ్ డేట్లు చాలా మారాయి. ఈ సారి అలా కాకుండా ఉండాలనుకుంటున్నారు జక్కన్న. అంతే కాదు వీలైనంత లో ప్రొఫైల్‌గా ఉండాలని భావిస్తున్నారు.




# ఫుల్ స్టంటింగ్‌తో వస్తున్న బెల్లంకొండ శ్రీనివాస్



టాలీవుడ్ యాక్టర్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ యంగ్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి 12. మిస్టిక్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్నాడు. మహేశ్ చందు తెరకెక్కిస్తున్నారు. కాగా నేడు బెల్లంకొండ బర్త్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త పోస్టర్ ఒకటి షేర్ చేశారు. కొండపైన అటవీ ప్రాంతంలో గాలులు, మంటల మధ్య రైడ్ చేయడానికి సిద్ధంగా ఉన్న లుక్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. త్వరలోనే బిగ్ స్క్రీన్‌పై హై ఆక్టేన్ ఎక్స్‌పీరియన్స్‌ను ఫీల్ అయ్యేందుకు రెడీగా ఉండండి.. అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తోంది. ఈ మూవీలో భీమ్లానాయక్ ఫేం సంయుక్తా మీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

# మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ



తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. "చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఆ తర్వాతే ఆయనకు ఎదురు తిరగడం మొదలుపెట్టాను. దాన్ని ఆయన తట్టుకోలేకపోయాడు. షూట్‌కు వచ్చి అందరిముందు నన్ను బాగా కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్‌డ్రెస్సర్ నాకెంతో సాయం చేసింది. నాతో ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని ఆమె గుర్తించింది. ఆమె నాకు ధైర్యం చెప్పింది. అలా మొదటిసారి 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు లైంగిక వేధింపులు గురించి బయటకు వచ్చి మాట్లాడా. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో మాకు తెలియదు. నేను కనుక్కోవాలనుకోలేదు. ఆ తర్వాత ఎప్పుడూ ఆయన్ని కలవలేదు. గతేడాది ఆయన మరణించాడని తెలిసినవాళ్లు చెప్పారు" అని ఖుష్బూ అన్నారు.

# 12 ఏళ్లకు థియేటర్లలోకి విశాల్ సినిమా



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్దం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.

# కోటి ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను

విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.